# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 01 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 28/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీలోని ఆ ప్రాంతానికి కూల్ న్యూస్..



## రంజాన్ వేళ మసీదులో.. ఆత్మాహుతి దాడి..

**JUI-S చీఫ్ సహా 16 మంది దుర్మరణం..!**

పాకిస్తాన్‌లోని అఖోరా ఖట్టక్‌లోని దారుల్ ఉలూమ్ హక్కానియా మదర్సాలో శుక్రవారం ప్రార్థనల సమయంలో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 16 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఈ దాడిలో జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం (జెయుఐ-ఎస్) చీఫ్ మౌలానా హమీద్-ఉల్-హక్ కూడా మరణించారు. హమీద్-ఉల్-హక్‌ను చంపడానికే ఈ పేలుడు జరిగిందని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి.

2

## కొత్త రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారా.?

**దరఖాస్తులపై స్పందన లేకపోవడంతో అనిశ్చితి...**

**మార్చి 1న కొత్త రేషన్ కార్డుల జారీపై అనుమానాలు..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం మార్చి 1వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ప్రకటించినా, ఇప్పటివరకు పౌర సరఫరాల శాఖకు అధికారిక ఆదేశాలు అందలేదు. దీంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు.

# విభేదాలకు తావులేదు.. గ్రూపులు సహించబోను

**సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేశాం**

**కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించాం**

చూస్తున్నా... అన్నీ అబ్జర్వ్ చేస్తున్నా.. నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడండి.. అనవసర విషయాలు వద్దు.. అంటూ చంద్రబాబు ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.. టీడీఎల్పీ మీటింగ్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు.. ఇక నుంచి జాగ్రత్త అంటూ నేతలకు చిన్న క్లాస్ ఇచ్చారు.. ఎమ్మెల్యేలంతా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ చంద్రాబు సూచించారు..

- అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం
- బడ్జెట్‌ను ఉద్దేశించి మాట్లాడిన సీఎం.. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం
- వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారు..
- ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే..
- మళ్లీ సభకు రావాలి.. అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలి
- ఎంపీలు, ఎమ్మెల్యేలకు మధ్య సమన్వయం ఉండాలి : సీఎం చంద్రబాబు

2 లో

**అమరావతి :** కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్‌ను ఉద్దేశించి మాట్లాడిన సీఎం.. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల



## పదవులు రాలేదని ఎవరూ... నిరుత్సాహ పడొద్దు

**పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయి**

- నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం
- పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం
- మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం
- ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం
- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దు
- ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు..
- రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది
- కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు..
- అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ
- కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుంది
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

2 లో


హైదరాబాద్: పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. "నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో



## అన్నీ అబ్జర్వ్ చేస్తున్నా.. నోరు అదుపులో పెట్టుకోండి

**ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు వార్నింగ్**

చూస్తున్నా.. అన్నీ అబ్జర్వ్ చేస్తున్నా.. నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడండి.. అనవసర విషయాలు వద్దు.. అంటూ చంద్రబాబు



ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.. టీడీఎల్పీ మీటింగ్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు.. ఇక నుంచి జాగ్రత్త అంటూ నేతలకు చిన్న క్లాస్ ఇచ్చారు.. ఎమ్మెల్యేలంతా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ చంద్రాబు సూచించారు.. అనవసర విషయాల జోలికి వెళ్లొద్దన్నారు. గ్రూపు రాజకీయాలొద్దు.. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు అంటూ పేర్కొన్నారు. పార్టీ పటిష్ఠం కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలన్నారు. అలాగే కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సభకు వచ్చామా వెళ్లామా అన్నట్లు కాకుండా అవగాహన పెంచుకోవాలని సూచించారు.. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఇప్పటి నుంచే పనితీరులో మార్పు రావాలని.. సీఎం చంద్రబాబు సూచించారు. మళ్లీ సభకు రావాలని అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని.. కొత్త ఎమ్మెల్యేలకు పలు సూచనలు చేశారు. అలాగే, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సమన్వయం ఉండాలన్న చంద్రబాబు గ్రూపు విభేదాలను ఏ ఒక్కరూ సహించవద్దన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.. పేదవారికి ప్రభుత్వం చేస్తున్న మంచిని తెలియజేయాలని సూచించారు. టీడీఎల్పీ మీటింగ్‌లో నామినేటెడ్ పోస్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం చంద్రబాబు. వచ్చే నెలాఖరులోగా నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. సాధికార కమిటీ సభ్యులకే నామినేటెడ్ పదవులన్న ఆయన మార్కెట్ యార్డులు, దేవస్థానాలకు పేర్లు ఇవ్వాలన్నారు. మహానాడులోపు పార్టీ పదవులు భర్తీ జరగాలని చంద్రబాబు చెప్పారు. ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ మంచి బడ్జెట్ అందించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందన్నారు. బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామన్న ఆయన బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలకు సూచించారు.

# రూ.3.22 లక్షల కోట్లతో.. ఏపీ వార్షిక బడ్జెట్..!!

- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల
- నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1,228 కోట్లు
- పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
- ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,
- వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
- గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
- జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
- పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు
- ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు
- ఆర్‌అండ్‌బీకి రూ.8,785 కోట్లు
- యువజన, పర్యటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు
- గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు
- తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు
- మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం
- నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు
- జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు
- వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు
- తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు
- (2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు)
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు
- ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు
- దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు
- మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు
- స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు
- ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు






> ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు..

**అమరావతి :** ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ. 79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల మా




ట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.

సూర్య



# రంజాన్ వేళ మసీదులో ఆత్మాహుతి దాడి..

## JUI-S చీఫ్ సహా 16 మంది దుర్మరణం..!

**పాకిస్తాన్‌లోని అఖోరా ఖట్టక్‌లోని దారుల్ ఉలూమ్ హక్కానియా మదర్సాలో శుక్రవారం ప్రార్థనల సమయంలో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 16 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఈ దాడిలో జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం (జెయుఐ-ఎస్) చీఫ్ మౌలానా హమీద్-ఉల్-హక్ కూడా మరణించారు. హమీద్-ఉల్-హక్‌ను చంపడానికే ఈ పేలుడు జరిగిందని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి.**

పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని అఖోరా ఖట్టక్‌లోని దారుల్ ఉలూమ్ హక్కానియా మదర్సాలో శుక్రవారం(ఫిబ్రవరి 28) ప్రార్థనల సందర్భంగా జరిగిన ఆత్మాహుతి బాంబు దాడిలో 16 మంది మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. ఈ దాడిలో జమియత్ ఉలేమా-ఇ-ఇస్లాం-సమీ (జెయుఐ-ఎస్) చీఫ్ మౌలానా హమీదుల్ హక్ హక్కానీ కూడా మరణించారు. అతను JUI-S మాజీ చీఫ్ మరియు 'తాలిబన్ పితామహుడు' మౌలానా సమియుల్ హక్ హక్కానీ కుమారుడు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, మౌలానా హమీదుల్ హక్ హక్కానీ ప్రార్థనల సమయంలో మసీదులోని మొదటి వరుసలో ఉన్నాడు. మౌలానా హమీదుల్ హక్ టార్గెట్‌గా ఈ దాడి జరిగినట్లు కనిపిస్తోందని స్థానిక అధికారులు తెలిపారు. ఈ పేలుడు జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి) జుల్ఫికర్ హమీద్ ఇది ఆత్మాహుతి దాడి అని, మౌలానా హమీదుల్ హక్ ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన ధృవీకరించారు. ఈ



విషయంపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని, పేలుడు వెనుక గల కారణాలను తెలుసుకుంటున్నామని ఆయన స్థానిక మీడియాకు తెలిపారు. దారుల్ ఉలూమ్ హక్కానియా మదర్సా రాడికల్ ఇస్లామిక్ భావజాలానికి నూరిపోస్తుంది. తాలిబాన్ నాయకులకు ప్రధాన విద్యా కేంద్రంగా పని చేస్తోంది. ఈ దాడి తర్వాత, మొత్తం ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు ఖైబర్ పఖ్తుంఖ్వా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

**మౌలానా హమీదుల్ హక్ హక్కానీ ఎవరు?**

మౌలానా హమీదుల్ హక్ ప్రస్తుతం ఎంపీగా ఉన్నారు. 2018లో తన తండ్రి మౌలానా సమియుల్ హక్ హత్య తర్వాత ఆయన జమియత్ ఉలేమా-ఎ-ఇస్లాం-సామి అధిపతి అయ్యాడు. అతని తండ్రి, మౌలానా సమియుల్ హక్, తాలిబాన్ పితామహుడిగా భావిస్తారు. ఆఫ్ఘన్ తాలిబాన్‌కు గట్టి మద్దతుదారు. 1947లో స్థాపించిన దారుల్ ఉలూమ్ హక్కానియా పాకిస్తాన్‌లోని అత్యంత ప్రభావవంతమైన ఇస్లామిక్ మదర్సాలలో ఒకటి. దీనిని మౌలానా సమియుల్ హక్ తండ్రి మౌలానా అబ్దుల్ హక్ హక్కానీ స్థాపించారు. అయితే, ఈ మదర్సా చరిత్ర వివాదాలతో నిండి ఉంది. 2007లో పాకిస్తాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో హత్య కేసులో కొంతమంది అనుమానితులకు ఈ మదర్సాతో సంబంధాలు ఉన్నాయి. అయితే మదర్సా నిర్వాహకులు మాత్రం అలాంటి ఆరోపణలను ఖండించింది. బిబిసి కథనం ప్రకారం, ఈ మదర్సా పూర్వ విద్యార్థులు ఆఫ్ఘన్ తాలిబన్ అగ్ర నాయకత్వంలో చేరారు. వీరిలో తాలిబాన్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి, అబ్దుల్ లతీఫ్ మన్సూర్, అపఖ్యాతి పాలైన హక్కానీ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు ముల్లా జలాలుద్దీన్ హక్కానీ, గ్వాంటనామో బే మాజీ ఖైదీ ఖైరుల్లా ఖైరుఖ్వా వంటి వారు ఉన్నారు. దారుల్ ఉలూమ్ హక్కానియా చాలా కాలంగా పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ రాజకీయాలు, రాడికల్ గ్రూపులు, భద్రతా సంస్థల మధ్య చర్చనీయాంశంగా ఉంది. మౌలానా హమీదుల్ హక్ మరణం తరువాత, ఈ సంస్థ మళ్ళీ వెలుగులోకి వచ్చింది.

---

## విభేదాలకు తావులేదు..
# గ్రూపులు సహించబోను

**(మొదటిపేజి తరువాయి)** పనితీరులో మార్పు రావాలని చెప్పారు. మళ్లీ సభకు రావాలి.. అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా విభేదాలకు తావులేదని.. గ్రూపులు సహించబోనని చంద్రబాబు తేల్చి చెప్పారు.

## పదవులు రాలేదని ఎవరూ...
# నిరుత్సాహ పడొద్దు

**(మొదటిపేజి తరువాయి)** నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెం బ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెం డేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పద వులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలి" అని ఆదేశించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుంది" అన్నారు.

### సాదాసీదాగా ఏంట్రీ.. వచ్చి రావడంలోనే
### తన మార్క్ ఏంటో చూపించిన మీనాక్షి నటరాజన్

గాంధీ భవన్ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశమైంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరగిన ఈ కీలక భేటీకి.. టీకాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. అలాగే, సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, కీలక నేతలు కూడా పాల్గొన్నారు. డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు. టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్.

---

## కొత్త రేషన్ కార్డు కోసం...
# ఎదురు చూస్తున్నారా.?

**దరఖాస్తులపై స్పందన లేకపోవడంతో అనిశ్చితి...**

**మార్చి 1న కొత్త రేషన్ కార్డుల జారీపై అనుమానాలు..**

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం మార్చి 1వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ప్రకటించినా, ఇప్పటివరకు పౌర సరఫరాల శాఖకు అధికారిక ఆదేశాలు అందలేదు. దీంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు.**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం మార్చి 1వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ప్రకటించినా,



ఇప్పటివరకు పౌర సరఫరాల శాఖకు అధికారిక ఆదేశాలు అందలేదు. దీంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు. గతంలో నిర్వహించిన కుటుంబ, సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం, గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డుల్లేని సుమారు 83,000 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 70 శాతం కుటుంబాలు అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, పారదర్శకత కోసం వార్డు సభలలో లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని నిర్ణయించినప్పటికీ, ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవడంతో ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు.

**దరఖాస్తులపై స్పందన లేకపోవడంతో అనిశ్చితి...** గతంలో 5.73 లక్షల కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అయితే, ప్రభుత్వం గ్యారంటీ పథకాలకే ప్రాధాన్యత ఇచ్చి, మిగతా దరఖాస్తులను పక్కన పెట్టింది. తాజా సర్వే ఆధారంగా అర్హత పొందిన కుటుంబాలపై విచారణ జరిపినా, ఇంకా నిర్ణయం వెలువడలేదు. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల కోసం 1,31,484 కుటుంబాలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాయి. అయితే, ఇప్పటివరకు క్షేత్రస్థాయి విచారణ ప్రారంభం కాలేదు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం, దరఖాస్తుల పరిశీలన విషయంలో మౌలిక చర్యలు లేకపోవడం వల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిలిచిపోయినట్లు కనిపిస్తోంది.

**మార్చి 1న కొత్త రేషన్ కార్డుల జారీపై అనుమానాలు..** తాజాగా మార్చి 1వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అధికారికంగా ప్రకటించినా, దీనిపై ఇంకా స్పష్టత లేదు. పౌర సరఫరాల శాఖ అధికారుల ప్రకారం, ఆన్‌లైన్ దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ అనంతరం మాత్రమే రేషన్ కార్డుల జారీ జరగనుంది. దీంతో కార్డుల పంపిణీ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డుల కోసం వేలాది కుటుంబాలు వేచిచూస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం తగిన మార్గదర్శకాలను విడుదల చేసి, కార్డుల మంజూరుకు స్పష్టమైన ప్రణాళికను ప్రకటించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పౌర సరఫరాల శాఖ, జీహెచ్‌ఎంసీ మధ్య సమన్వయం మెరుగుపడితే మాత్రమే ఈ సమస్య పరిష్కారం కానుంది.


---

# అయ్యో పరమేశ్వరా.! ప్రేమించి పెళ్లాడింది..

## ఏడాదికే విగతజీవిగా.. అతడు ఏం చేశాడంటే..

**ప్రేమించాను అని వెంటపట్టాడు.. నీ గుండెల్లో చోటిస్తే.. జన్మ తహా గుండెల్లో పెట్టి చూసుకుంటా అన్నాడు.. ఏడు అడుగులు కాదు ఏడెడు జన్మలైనా వీడనని నమ్మ బలికాడు. పెద్దలని ఎదిరించారు. కులాలు వేరు అని చాలా గొడవలు జరిగాయి. పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కారు. చివరికి పెళ్లి చేసుకున్నారు. ఒక్కరోజులోనే స్టేట్‌లో బెస్ట్ లవర్స్..**

ప్రేమించాను అని వెంటపట్టాడు.. నీ గుండెల్లో చోటిస్తే.. జన్మ తహా గుండెల్లో పెట్టి చూసుకుంటా అన్నాడు.. ఏడు అడుగులు కాదు ఏడెడు జన్మలైనా వీడనని నమ్మ బలికాడు. పెద్దలని ఎదిరించారు. కులాలు వేరు అని చాలా గొడవలు జరిగాయి. పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కారు. చివరికి పెళ్లి చేసుకున్నారు. ఒక్కరోజులోనే స్టేట్‌లో బెస్ట్ లవర్స్ అంటూ హాల్ చల్ చేశారు. పెళ్లి అయి గట్టిగా ఒక సంవత్సరం కూడా పూర్తి కాలేదు. ఒక బిడ్డకు జన్మనిచ్చారు. కట్ చేస్తే మీ అమ్మాయి చనిపోయింది అని హఠాత్తుగా తల్లితండ్రులకు ఫోన్ చేసి చెప్పాడు. అమ్మాయిని కొట్టి చంపేశాడు అని అమ్మాయి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అతి చిన్న వయసులో ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు అల్లారుముద్దుగా పెంచుకుని ఉన్నత చదువులు చదివించి.. మంచి ఉద్యోగం సంపాదించి.. కేవలం చిన్నతనంలో చదువుకున్న పరిచయంతో తన అర్హతకు సరికాకపోయినా తన సామాజిక వర్గం కాకపోయినా.. కేవలం నాగసాయి చెప్పిన మాటలు నమ్మి తన సర్వస్వం అర్పించి.. ఒక బిడ్డకు జన్మనిచ్చిన ఆ శివప్రియను కసాయి నాగసాయి ఎలా చంపాడో.. వాడికి మనసు ఎలా వచ్చింది అని ఆ తల్లిదండ్రులు రోదిస్తుంటే చూసేవారికి, వినేవారికి ఆ బాధ వర్ణనాతీతం. ఆడపిల్ల పుడితే కొందరు ఎందుకు బాధపడతారు అని చాలామంది విమర్శలు చేస్తుంటారు. అనేకమంది సూచనలు సలహాలు



ఇస్తూ ఉంటారు. కానీ ఈ విధమైన ఘటన జరిగినప్పుడు ఆ ఆడపిల్ల తల్లిదండ్రులు పడే బాధ.. అనుభవించే నరకం.. అది మాటల్లో చెప్పలేనిది, రాతల్లో రాయలేనిది. ప్రస్తుతం శివప్రియ భౌతికంగా లేదు. ఆమె ఎలా చనిపోయింది అనేది పోలీసులు తేల్చాల్సి ఉంది. కానీ శివప్రియ లేదు అనేది మాత్రం నిజం. నాగసాయి శివప్రియను చంపి ఉంటే వాడికి ఏ శిక్ష వేస్తే సరిపోతుంది. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం మర్రిపల్లికి చెందిన శివప్రియ అనే అమ్మాయిని నెల్లూరు రూరల్ ప్రాంతానికి చెందిన నాగసాయి అనే యువకుడు గత ఏడాది ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ రోజు అబ్బాయి ఇంట్లో అమ్మాయి ఉరేసుకుని చనిపోయిందని.. అమ్మాయి తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. కానీ అమ్మాయి తల్లిదండ్రులు మాత్రం గత కొన్ని రోజులుగా తమ కూతుర్ని నాగసాయితో పాటు అతని కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని.. ఈ విషయంలో వారిలో మార్పు వస్తుందనుకుంటే ఈరోజు హఠాత్తుగా ఫోన్ చేసి మీ అమ్మాయి ఉరేసుకుని చనిపోయిందని చెబుతున్నారని అంటున్నారు. మా అమ్మాయిని నాగసాయి వాళ్లే కొట్టి చంపి ఉరివేసారని బోరున విలపిస్తున్నారు. శివప్రియను అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లగా.. ఆమె ఆసుపత్రికి రాకముందే ఎప్పుడో చనిపోయిందని ఆసుపత్రి వైద్యులు తేల్చి చెప్పారు. శివప్రియ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చే పనిలో ఉన్నారు. పోలీసులు ఈ కేసు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిజానిజాలు నెగ్గ తేల్చాల్సి ఉంది.

---

## వేదఘోష వినిపించే ప్రాంతం
# చీకటి పడితే చాలు..

**వింత శబ్దాలతో వణుకుతోంది..!**

**వేదఘోష వినిపించే ప్రాంతం చీకటి పడితే చాలు చిరుతల గాండ్రింపుల శబ్దంతో కలవరపెడుతోంది. ఒకవైపు దట్టమైన శేషాచలం అటవీ ప్రాంతం. మరోవైపు పక్కనే ఎస్వీ జూపార్క్. ఇలా 7 కొండలకు ఆనుకుని అలిపిరికి సమీపంలో ఉన్న తిరుపతిలోని యూనివర్సిటీలను ఇప్పుడు చిరుతల భయం వెంటాడుతోంది.**

అమ్మో చిరుత.. అదిగో చిరుత.. ఇదే ఇప్పుడు తిరుపతి వేదిక్ యూనివర్సిటీలో వినిపిస్తున్నది. కనిపిస్తున్న హెచ్చరిక అదే..! వణికిస్తున్న చిరుతల సంచారం వేద విద్యార్థులనే కాదు సిబ్బంది వెన్నులోనూ వణుకు పుట్టిస్తున్న భయం. తరచూ కంటపడుతు న్న చిరుతల పని పట్టే పనిలో బోన్లు ఏర్పాటు చేసి ఆపరేషన్ చిరుత చేపట్టింది ఫారెస్ట్ యంత్రాంగం. కానీ 20 రోజులుగా దడ పుట్టిస్తున్న




చిరుతల సంచారం మాత్రం కంటి మీద కునుకులేకుండా చేసింది. వేదఘోష వినిపించే ప్రాంతం చీకటి పడితే చాలు చిరుతల గాండ్రింపుల శబ్దంతో కలవరపెడుతోంది. ఒకవైపు దట్టమైన శేషాచలం అటవీ ప్రాంతం. మరోవైపు పక్కనే ఎస్వీ జూపార్క్. ఇలా 7 కొండలకు ఆనుకుని అలిపిరికి సమీపంలో ఉన్న తిరుపతిలోని యూనివర్సిటీలను ఇప్పుడు చిరుతల భయం వెంటాడుతోంది. ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ తోపాటు శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం, ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలను చుట్టేస్తున్న చిరుతలు, ఇప్పుడు విద్యార్థులను వర్సిటీ సిబ్బందిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. గత కొన్ని నెలలు గా తిరుమల నడక మార్గాల్లో ఆందోళన కలిగించిన చిరుతల సంచారం ఇప్పుడు యూనివర్సిటీల్లో కొనసాగుతోంది. గత 20 రోజులకు పైగా వర్సిటీల్లోనే చిరుతలు తిష్ట వేసినట్లుగా పరిస్థితి మారిపోయింది. ప్రత్యేకించి ఎస్వీ వేదిక్ యూనివర్సిటీలో రోజూ విద్యార్థులు, ఉద్యోగుల కంట పడుతున్న చిరుతలు వేట కొనసాగిస్తున్నాయి. దీంతో చిరుతల కదలికలు శృతి మించడంతో భయం నెలకొంది. వేద విశ్వవిద్యాలయం అకాడమిక్ బిల్డింగ్ తోపాటు హాస్టల్స్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ పరిసరాల్లోనే చిరుతలు సంచరిస్తున్నాయంటున్నారు. వేదిక్ యూనివర్సిటీలో సంచరించే జింకలు, కుక్కలను కాపు కాచి అటాక్ చూస్తున్న చిరుతలు సులభంగా వేట కొనసాగిస్తున్నాయి. ఈజీగానే ఆహారం, దాహం తీర్చుకునే వసతి ఉన్న వేదిక్ యూనివర్సిటీ ప్రాంతాన్ని వీడేది లేదన్నట్లు చిరుతల సంచారం కొనసాగుతోంది. దీంతో సాయంత్రం ఆరు గంటలు అయితే చాలు వేదిక్ యూనివర్సిటీ మూగబోతోంది. నిర్మానుషంగా మారిపోతుంది. విద్యార్థుల అలజడి తోపాటు వేద ఘోష ఆగిపోతోంది. సాయంత్రం 5.30 గంటలకంతా వేద విద్యార్థులను హాస్టల్ గదుల్లోకి పంపుతున్న సిబ్బంది, అధికారులు కూడా వర్సిటీని వదిలి ఇళ్లకు చేరుకుంటున్నారు. ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ లో నాలుగు బ్లాక్‌లు ఉన్న వసతి గృహానికి చుట్టూ కంచె నిర్మాణం చేపట్టగా కంచె అంచులు దాకా వస్తున్న చిరుతలు ఆకలి తీర్చుకునేందుకు అక్కడి దాకా వచ్చి వేట కొనసాగిస్తున్నాయి. వర్సిటీలో ఉన్న నీటి కుంటల్లో దాహం తీర్చుకుంటున్నాయి. ఇలా చిరుతలు వచ్చే ప్రాంతానికి వస్తున్న చిరుతలు అక్కడే ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలకు చిక్కినా అక్కడ ఏర్పాటు చేసిన బోన్ల లో మాత్రం చిక్కకుండా చాకచక్యంగా వ్యవహరిస్తున్నాయి. దీంతో చీకటి పడితే చాలు వేదిక్ యూనివర్సిటీ దారులను మూసివేస్తున్న సెక్యూరిటీ చిరుతల కదలికలపై హెచ్చరికలతో అప్రమత్తం చేస్తోంది. మరోవైపు రాత్రంతా గస్తీ తిరుగుతున్న ఫారెస్ట్ సిబ్బంది చిరుతల కదలికలను గమనిస్తోంది. ఇలా చిరుతల భయం వేదిక్ యూనివర్సిటీని పరిస్థితి యాజమాన్యం టీటీడీకి మొరపెట్టుకుంటుంది. 70 ఎకరాలకు పైగా ఉన్న విస్తీర్ణంలో ఉన్న వేదిక్ యూనివర్సిటీ చుట్టూ కంచె నిర్మాణం చేపట్టాలని కోరుకుంటోంది. మరోవైపు వేద విద్యార్థులకు చిరుతల నుంచి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు వర్సిటీ యత్రాంగం తీసుకుంటోంది. ప్లే గ్రౌండ్స్ దూరంగా ఉంచుతోంది. వేద విద్యార్థులు ఉండే హాస్టల్ బ్లాక్ లకు పూర్తి రక్షణ కల్పిస్తోంది. చిరుతల సంచారం వర్సిటీ అధికారుల వెన్ను లో వణుకు పుట్టిస్తుండగా విద్యార్థుల్లో చిరుత భయం పోగొట్టే ప్రయత్నం చేయడం టాస్క్ గా మారి పోయింది. అయితే చిరుతలు సంచరించే అటవీ ప్రాంతాల్లో వర్సిటీల నిర్మాణం జరిగిందంటున్న కొందరు అందుకే ఇలాంటి ఇబ్బందులు వస్తున్నాయంటున్నారు. చిరుతల జాడ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న అటవీ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. చిరుతలు కనిపించిన ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసింది. వాటిని బంధించేందుకు నాలుగు చోట్ల బోన్లు కూడా ఏర్పాటు చేసింది. ఎరవేసి ఎదురుచూస్తోంది. వేద విశ్వ విద్యాలయంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన అటవీ శాఖ గుంపులు గుంపులు గానే ఎక్కడికైనా వెళ్ళాలంటోంది.

# ఏపీలోని ఆ ప్రాంతానికి కూల్ న్యూస్..

**రాగల 3 రోజులు వాతావరణంలో కీలక మార్పులు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి.. తమిళనాడు, దాని పరిసర ప్రాంతాల్లో ఎండ తీవ్రత వల్ల వాతావరణంలో మార్పులు సంభవించనున్నట్లు వాతావరణ శాఖ



అంచనా వేసింది. ఈ మేరకు అమరావతి వాతావరణ కేంద్రం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. భిన్న వాతావరణం కొనసాగుతుందని.. రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి.. తమిళనాడు, దాని పరిసర ప్రాంతాల్లో ఎండ తీవ్రత వల్ల వాతావరణంలో మార్పులు సంభవించనున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు అమరావతి వాతావరణ కేంద్రం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. దిగువ ట్రోపో ఆవరణములో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో తూర్పు, ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. దీని ఫలితంగా రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.. రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం :-** శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రండు చోట కురిసే అవకాశంఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-** శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుంచి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుంచి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**రాయలసీమ :-** శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షము ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు సాధారణము కంటే 2 నుంచి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

# మణుగూరులో వ్యక్తి దారుణహత్య





**మణుగూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** పట్టణంలో అనుమానాస్పదంగా వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మునిప్రసాద్ విశ్వ కర్మ, దుర్గా ఇన్ఫ్రా మైనింగ్ ప్రవేట్ లిమిటెడ్ ఓబీ కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్నాడని గుర్తించారు. అతనిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాయి తో మోదీ హత్య చేసినట్లు తెలుస్తోంది. మృతుడు మధ్యప్రదేశ్, సిద్ధి జిల్లా, గోహరి గ్రామానికి చెందిన వాడిని తెలిపారు. పోలీసులకు సమాచారం తెలియడంతో ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి హత్యకు గల కారణాలు, స్క్వాడ్ డాగ్ తో విచారణ చేపట్టారు.

## వైసిపి అధినేత వైయస్ జగన్ ను కలిసిన మాజీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూషి



**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ను పులివెందులలోని పార్టీ కార్యాలయం నందు బుక్కరాయసముద్రం వైసిపి నాయకుడు మాజీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూషి హృదయపూర్వకంగా కలిశారు మండలంలోని పలు సమస్యల గురించి చర్చించారు అనంతరం ప్రతి ఒక కార్యకర్త నాయకుడు పార్టీకి సైనికుడల పనిచేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించారు కార్యకర్తలకు నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర పడకుండా ఉండాలని కూటమి ప్రభుత్వంలో ప్రజలకు చేస్తున్న అన్యాయంపై ప్రశ్నించాలని పేర్కొన్నారు .

## భవన నిర్మాణ కార్మికునికి పరామర్శ

**గోరంట్ల ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** పట్టణంలోని ఆంజనేయస్వామి కాలనీ నందు నివాసం వుంటు కుటుంబ పోషణ కోసం తాపీ మేస్త్రి గా పనిచేస్తున్నా వి.రమేష్ గత 20 రోజుల క్రితం గోరంట్ల పట్టణంలో పని చేస్తున్న సందర్భంలో సారవ మీద నుండి పడి కాలు విరిగి ఇంటి వద్ద ఉన్న కార్మికుడిని భవన నిర్మాణ కార్మికసంఘం,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులనాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో భవన నిర్మాణ కార్మికులు పని చేస్తున్న ప్రమాదం జరిగితే వెల్ఫేర్ బోర్డు నందు సభ్యులుగా ఉన్న వారికి రెండు లక్షల రూపాయలు ప్రమాద భీమ వర్తించేదని. అయితే గత ప్రభుత్వంలో ఈ సంక్షేమ బోర్డుని రద్దు చేశారని ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణప్ప, నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేష్ ,మండల నాయకులు రామంజినేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత పాల్గొన్నారు



## ఎండియు ఆపరేటర్లు అధిక రుసుము అసలు చేస్తే కఠిన చర్యలు తప్పవు : సి.ఎస్.డి.టి నవీన్

**సి.బెళగల్ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** మండలంలోని చౌకధరల దుకాణ నిర్వహణదారులకు సి బెలగల్ మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో కర్నూల్ సి ఎస్ డి టి నవీన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సి ఎస్ డి టి నవీన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు మరియు ఎండియు ఆపరేటర్లు రేషన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 8 గంటలకే ప్రతి ఒక్కరు ప్రారంభం చేయాలని,రేషన్ పంపిణీని వేగవంతం చేయాలని, సరుకులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే లబ్ధిదారులకు ఇవ్వాలని, లబ్ధిదారుల నుండి రేషన్ సరుకులకు అధిక రుసుమును వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అధిక రుసుము తీసుకున్నట్లు ఫిర్యాదులు వస్తే విధుల నుండి తొలగిస్తామని తెలియజేశారు.



## త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదు

**ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కొళాయి త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో సరఫరా అయ్యే త్రాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరియు 35 బోర్ వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. ప్రజలకు ఎక్కడ నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాల్లోని ప్రతిచోట పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24 గంటల పాటు వుండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. 19 ఆర్ఓ ప్లాంట్ ల సరఫరా అయ్యే నీటి నమూనాలు కూడా పరీక్షల నిమిత్తం కర్నూలు రీజినల్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఆర్డిఓ నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసీహెచ్ఎస్ డా. జఫరుళ్ళ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



# 80 శాతం రి సర్వే పూర్తి చేశాం

**: తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మండలంలో 80 శాతం రీసర్వే పూర్తి చేసినట్లు తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ శుక్రవారం బంటన హాల్ గ్రామంలో చేపడుతున్న రీ సర్వేను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ,రీ సర్వేలో తప్పులు ఉండకుండా చూసుకోవాలని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ విఆర్ఓ మీనాకు, సర్వేయర్లకు సూచించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పొలమును సర్వే చేస్తున్న సమయంలో ఇరువైపులా ఉన్న రైతులందరికీ కూడా సమాచారం ఇచ్చి కొలతలు వేయాలని, అప్పుడే సమస్య రాకుండా ఉంటుంద న్నారు. రైతులందరికీ కూడా ముందుగానే సమాచారం ఇస్తున్నందువలన ఈరోజు వరకు సమస్యలు లేకుండా దాదాపు 80 శాతం రీ సర్వే పూర్తయిందన్నారు. మా సిబ్బందికి రైతులందరూ కూడా సహకరించి రీ సర్వే పనులను వందకు వందశాతం పూర్తి చేస్తామన్నారు. మండల సీనియర్ సర్వేయర్ నారాయణ ,వీఆర్వోలు పెద్దన్న, వన్నూరు విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.






## పాత కక్షలు నేపథ్యంలో వ్యక్తి దారుణ హత్య



**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో గురువారం రాత్రి అమావాస్య సందర్భంగా దేవతా మూర్తులను డీజెలతో ఊరేగింపు వివాదంలో దారుణం.పాత కక్షల నేపథ్యంలో బత్తుల శ్రీను (27) సంవత్సరాలుఅనే వ్యక్తి పీక కోసి హత్య చేసిన ప్రత్యర్థులు.జగ్గయ్యపేట చెరువు బజార్ లో ఉద్రిక్తత మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారిస్తున్న జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు,ఈ ప్రాంతంలోని యువత గంజాయి,పలు చెడు అలవాట్లు కి బానిస అవ్వడమే తరచు ఇటువంటి ఘటనలకు కారణమని పలువురు నుండి గుసగుసలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మెనూ పాటించని చిలకడోనా అంగన్వాడీ-1 టీచర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి :ఏబీవీపీ

**మంత్రాలయం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మండల పరిధిలో ని చిలకలడోన గ్రామం నందు అంగన్వాడీ -1 సెంటర్లో విధులు నిర్వహిస్తున్న టీచర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మారుతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మెనూ పాటించకుండా ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కడం జరుగుతుందని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెనూ పాటించాలని పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారికి బాల్యంలోనే మంచి నడవడికలు నేర్పించాల్సిన అంగన్వాడీ సిబ్బంది కానీ చిలకలడోన గ్రామం అంగన్వాడి 1 సెంటర్లో విధులు నిర్వహిస్తున్నటువంటి టీచర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మరియు కోడిగుడ్లను అందించక పోవడం దారుణం అని ఇష్టారాజ్యంగా ఆమె వ్యవహరిస్తూ తనకు నచ్చినట్లుగా విద్యార్థులకు వంట వడ్డించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సమస్య విద్యార్థి సంఘాలైన మాకు తెలియగా మేము అంగన్వాడి సెంటర్ ను పరిశీలించడం జరిగిందని ఆమె మీటింగ్ పేరుతో ఎలాంటి మూమెంట్ లెటర్ లేకపోయినా తమకు నచ్చినట్టు గా వ్యవహరించడం జరుగుతుందని బాల్యం మంచి అలవాట్లు క్రమశిక్షణ నేర్పించాల్సినటువంటి టీచరే విద్యార్థుల పట్ల ఇంత కక్షపూరితంగా చేయడం అంటే బాధాకరమని అన్నారు. కావున పై అధికారులు ఈ సమస్య పైన విచారణ జరిపి ఆమెను సస్పెండ్ చేయాలన్నారు.లేనిపక్షంలో అంగన్వాడీ సిబ్బంది. పై జిల్లా కలెక్టర్ కూడ ఫిర్యాదు చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నివాళులర్పించిన వైసిపి నాయకులు

**పామిడి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజక వర్గం పులిగుర్తపల్లి తండా కి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్త తిరుమల నాయక్ తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసినదే తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన అటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డారు నాయక్ కుటుంబానికి ఎల్లవేళలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వై వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులు అండగా ఉంటారని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మీసాల రామచంద్ర చుక్కల సూరి సాకే ఓబ్లేస్ వినోద్ శివ రాథోడ్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లేపాక్షి ఆలయంలో చండీయాగం

**హిందూపురం ఫిబ్రవరి 27సూర్య న్యూస్** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయంలో శుక్రవారం ఆలయ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఘనంగా చండీయాగం నిర్వహించారు. శివరాత్రి పండుగ పురస్కరించుకొని ఆలయం లొ శివ,పార్వతుల ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. టెంపుల్ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలోకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తిలకించడానికి తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుండి కర్ణాటక ఆంధ్ర తమిళనాడు తదితర ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులైనారు. లేపాక్షి ఉత్సవాలు తిలకించడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వినిమయం గావించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, తదితరులు హాజరైనారు.



## వృద్ధురాలికి అన్ని తామై అంత్యక్రియలు

**మేఐహెల్ప్‌యు ఫౌండేషన్**

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** ప్రభుత్వ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచిన బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్ష్మమ్మ ,సుమన్ బాబు,శ్రీరామ్,రమేష్, ప్రసన్న కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.




# మండలం లో మట్కా ప్రజలు కు నిత్య వ్యసనం గా మారిందా..!

**మట్కావ్యసనంలో నలిగిపోతున్నది అంత పేద కుటుంబలే...నా..?**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా పోలీసులు..!...అవును అనే అంటున్నారు మండల ప్రజలు**

**చిలమత్తూరు ఫిబ్రవరి 28సూర్య న్యూస్ :** మండలం లో రోజు రోజుకు మట్కా ప్రజలకు నిత్య వ్యసనం గా మారిందని, ఈ వ్యసనం ఎక్కువగా పెదప్రజలకు, రోజు కూలి పనులు చేసుకునే సామాన్యుల వారి కుటుంబలను సర్వ నాశనం చేస్తున్నాయని, పేద కుటుంబం లు నాశనం కావడంలో ఎక్కువ పాత్ర మట్కా బిటర్ల దే పై చేయి అని కొన్ని సంవత్సరాలనుండి అదుపులో ఉన్న మట్కా మాపియా గత కొంత కాలంగా మళ్ళీఎక్కువగా కోడికొండ,ఆ తర్వాత టేకులోడు, వెంకటాపురం, చిన్నాన్నపల్లి, హుసేనపురం, చిలమత్తూరు కింద బస్టాండ్, పాత సామలపల్లి, లాంటి ప్రాంతంలలో మట్కా మాపియా కోకొల్లాలుగా, లిమూడు మట్కా బీటర్లు -ఆరుమట్కా చీటీలు గా సాగుతుందని, ఒకరకంగా చెప్పాలంటే రాజకీయ నాయకుల కనుసైగల్లోనే కొన్ని ప్రాంతంలలో జరుగుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు,ఈ తాతంగం అంత ఒక్క చదువు రాని ప్రజలు గురించి, ఆ తర్వాత చిలమత్తూరు, కోడూరు,చెకపోస్ట్, ఆటో స్టాండ్ లు లాంటి ప్రాంతలలో చదువుకున్న మహానుభావులు మొబైల్ లొ మట్కా బెట్టింగ్ లలోకూడా ఆడుతున్నారని చెప్పేవారు లేక, పోలీసులు భయం లేక తమ కుటుంబం లను సర్వ నాశనం చేసుకుంటున్నరని, పోలీసులు ఇంతకు ముందు రోజువారీ గ్రామాలలో వెళ్లి ప్రతి రోజు మట్కా గుట్కా, పేకాట గురించి అవగాహన సదస్సులు నిర్వహించిన ప్రజలలో చైతన్యం తెచ్చేవారాని ఇప్పుడు అప్పుడప్పుడు మాత్రంమే నిర్వహించడం జరుగుతుందని,ఇలాంటి వ్యసనలపై ప్రజలలో చైతన్యం తేవల్సిన బాధ్యత పోలీసులు పైన ఉందని,మండలలోమట్కా ఆడేవారు కొందరు, అడిచ్చే వారు (మట్కా బీటర్లు ) సంఖ్య లోనే ఉన్నారని దయచేసి స్థానిక పోలీసులు, అధికారులు మండలంలో మట్కాను అరికట్టాలని మండలంలో ప్రజలు కోరుకుంటున్నారు.



సూర్య

శనివారం 01 మార్చి, 2025

### జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి

# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి

**కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించండి**

**గడువులోపు పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 27సూర్య న్యూస్ :** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత



శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (DIEPC) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల



అధికారులను ఆదేశించారు.. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై కలెక్టర్ ఆరా తీశారు..త్వరలో భూమిపూజ చేయనున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు.. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎక్స్టర్నల్,ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు.. అదేవిధంగా నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు 68 శాతం అయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజక వర్గానికి ఒక MSME పార్క్ ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తించేందుకు సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లతో పరిశ్రమల శాఖ ,ఏపీఐఐసీ జెడ్ ఎం సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఇందుకు సంబంధించి వారంలోపు తనకు నివేదిక పంపాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద దరఖాస్తులు పెండింగ్ లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు.. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు నిర్వహించి కారణాలు ఏంటి అని చర్చించాలని సూచించారు..అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కూడా దరఖాస్తులు పెండింగ్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. MSME సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సర్వే లో వెనుకబడిన మండలాలకు పరిశ్రమల శాఖ అధికారులు వెళ్లి, సర్వే పూర్తి చేసేలా సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పరిశ్రమల శాఖ జిఎం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్, పరిశ్రమల శాఖ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వానికి పంపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. MSME ల ఏర్పాటుపై అవగాహనా సదస్సులను నిర్వహించి, అన్ని శాఖల అధికారులను ఈ సదస్సులకు ఆహ్వానించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.

**రూ.1.69 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం...** పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లెయిమ్ లకు రూ.1.69 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 8 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 77,16,239/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్మెంట్ క్రింద 6 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,61,078/-, వడ్డీ రాయితీ రీయింబర్స్మెంట్ క్రింద 2 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,11,846/- లు, సేల్స్ టాక్స్ రీయింబర్స్మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కి సంబంధించి రూ.86,63,428/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 5, ఎస్సీ క్రింద 8, ఓబీసీ క్రింద 4, మొత్తంగా 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**జాయింట్ కలెక్టర్ కార్తీక్**

**నెల్లూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో





గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో కాకుపల్లి బిట్-1, పెనుబర్తి, మాదరాజుగూడూరు, ఆమంచర్ల, దొంతాలి, గొల్లకందుకూరు, కందమూరు, వెల్లంటి, ములుమూడి, దేవరపాలెం, కొండ్లపూడి, సౌత్‌మోపూరు, పెద్దచెరుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# నన్నారి సాగును చేపట్టండి

**గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల /బైర్లూటి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రతి చెంచు కుటుంబం నన్నారి సాగును చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని బైర్లూటీ చెంచు గూడెంలో నన్నారి నర్సరీ ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్, సర్పంచ్ గురువమ్మ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో అంతరించిపోతున్న నన్నారి సాగును ప్రతి చెంచు కుటుంబం చేపట్టాలన్నారు. ఈ మొక్కను తీసుకురావాలంటే గిరిజనులు అడవిలో చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. సేకరించిన మొక్కలను దళారుల ఒక కేజీ 500 రూపాయలు చొప్పున కూడా అమ్మడం జరుగుతోందన్నారు. తాను నన్నారి నర్సరీ గురించి తెలుసుకొని రావడం జరిగిందని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం ఒక ఎకరంలోనైనా నన్నారి సాగును పెంచేలాగా



చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో గిరిజన స్టోర్ ఉండేదని... అందులో అటవీ ఉత్పత్తులైన కుంకుడు, చింతపండు, ముష్టి గింజలు, ఉసిరి, కరక్కాయలు తదితరాలను అమ్ముకునే వారమని గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కలెక్టర్ కు నివేదించగా తక్షణమే గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నన్నారి నర్సరీలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి బాగా చేశారని ఇంకా బాగా చేయాలని కలెక్టర్ ప్రోత్సహించారు. %భావీఎంఎఖ% ద్వారా గ్రూపులు ఏర్పాటు చేసి వారిని చైతన్యవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్, హౌసింగ్ ఏఈ, ఉపాధి ఏపీఓ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఎమ్మెల్యే పై ఆరోపణలో హాస్యాస్పదం**

**నిరాధారమైన ఆరోపణలు మానుకోండి లేదంటే తగిన మూల్యం చెల్లించుకుంటారు**

**ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు**

**ఉదయగిరి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** ప్రజలు మెచ్చిన నేత ప్రజా సేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని ఉదయగిరి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు




పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల బిజెపి మండల నాయకులతో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి రంగారావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొన్ని మీడియా ఛానల్స్ పత్రికలు యూట్యూబ్ ఛానల్ లో నిరాధారమైన తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని, దీని వెనక ప్రతిపక్ష నాయకుల కుట్ర దాగి ఉందని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అంటే ఏమిటో ప్రతి ఒక్కరికి తెలుసునని, అటువంటి నాయకుడు పై పనిగట్టుకుని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి మేలు చేయాలన్న ఉద్దేశంతో అగ్ర దేశమైన అమెరికా నుండి పుణ్యభూమి రుణం తీర్చుకునేందుకు వచ్చిన నేతపై ఇకపై అభండాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. వార్తలు ప్రచారం చేసే ముందు నిజాన్ని నిర్ధారణ చేసుకొని, అధికారుల వివరణతో వార్తలు రాయాలన్నారు. ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేసినందు వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని, అయినప్పటికీ వారిలో మార్పు రాలేదన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేరుగా ప్రజలను కలుసుకుంటూ ప్రజా సమస్యల తీరుస్తూ, ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రభుత్వ సంక్షేమానికి వారధిగా నిలిచారని తెలిపారు. కోట్లాది రూపాయలు సొంత నిధులు వెచ్చించి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అభాగ్యులను ఆదుకోవడంతోపాటు, సంజీవని ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందించి వింజమూరులో అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలి తీర్చిన నేత మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు. అటువంటి నేతపై మాట్లాడే ముందు, వార్తలు రాసే ముందు, ఆలోచన చేయాలని, ఇకపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే ధీటుగా ఎదుర్కొంటామని తెలిపారు.

### రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి

# రూ.5,434 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం

**సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మండల ముస్లిం మైనార్టీలు**


**హొళగుంద, ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ. 5,434 కోట్ల రూపాయలు కేటాయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు హొళగుంద మండల ముస్లిం మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కృషి చేసిన మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఆలూరు తెలుగుదేశం పార్టీ




ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైందని అన్నారు. ఇటీవలే మసీదులలో ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనంతో పాటు మసీదుల నిర్వహణ కొరకు నిధులు కేటాయించడం, ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని,రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ తో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు. అదేవిధంగా రైతుల కొరకు వ్యవసాయ రంగానికి 48 వేల కోట్ల నిధులు కేటాయించడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మత్స్యకార భరోసా వంటి వివిధ ప్రజా సంక్షేమ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముస్లింల సంక్షేమానికి ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించలేదని, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, శాలి మెహబూబ్ బాష,వలి, ఇలియాస్, తన్వీర్,అబ్దుల్ రహిమాన్,హేసన్, అమన్, సలీం,ఇబాదుల్లా,సుభాన్, ఫరూక్, చిన్నహేట సర్పంచ్ హేసాన్,జఫ్రుల్ల, దూదేకుల సంఘం నాయకులు పీరా సాబ్, బడేసాబ్, హుస్సేన్ పీరా,సాయిబేష్,తదితరులు పాల్గొన్నారు.

# మానవ సంక్షేమానికి సైన్స్ భరోసా

**మహానంది ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** సైన్స్ ప్రాధాన్యతను నేటి అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకుంటూ, ప్రపంచ సవాళ్లను తగ్గించడంలో, మానవ సంక్షేమానికి భరోసా ఇవ్వడంతో పాటు శాస్త్రీయ జ్ఞానాన్ని విస్తృతం చేయాలని విజయ లక్ష్మి అన్నారు. తిమ్మాపురం కే జి బి వి స్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సివీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి



అర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహద పడిందని అన్నారు.వివిధ అంశా లను వెలుగులోకి తీసుకు వచ్చిన శాస్త్రవేత్తల సేవలను ఆమె వివరించారు.పరిశోధన ఫలాలు సామన్యాలకు చేరుకోవాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులుపాల్గొన్నారు.

### మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో

# ఎలాంటి పొరపాట్లు జరగకూడదు

**ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**

**పరీక్షా కేంద్రాలలో తాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ ఉండాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు..చీఫ్ సూపరింటెండెంట్ లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు.. గత 3 సంవత్సరాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహసీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్ లు వెళ్లి, పరిశీలించి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.. 39 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే




ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. స్టోరేజ్ పాయింట్ లను కూడా ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. స్టోరేజ్ పాయింట్ వద్ద క్వశ్చన్ పేపర్ ప్యాకెట్ లను తీసుకునే సమయంలో ఎగ్జామినేషన్ తేది, సబ్జెక్టు , పేపర్ కోడ్, మీడియం లను అక్కడే వెరిఫై చేసుకోవాలన్నారు.. ఎగ్జామినేషన్ సెంటర్ లో ఉన్న ప్రతి రూమ్ లో ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను పెట్టాలన్నారు..జిరాక్స్ షాప్ సెంటర్లు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా కార్మిక శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచ్ లను పరీక్ష కేంద్రాల లోపలికి తీసుకొని రాకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు... ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్ సౌకర్యాలు ఉన్నాయా? లేదా? ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు..మాల్ ప్రాక్టీసెస్, మాస్ కాపీయింగ్ లాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటు విద్యార్థి భవిష్యత్తుకు, ఇటు మీ కెరియర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. వాల్ లేని హైస్కూళ్ల కు ఎస్టిమేట్లు వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, ఎగ్జామినేషన్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, డిప్యూటీ డిఈవో లు, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### బిసి బాలుర వసతిగృహంలో
## కనీస సౌకర్యాలు కల్పించాలి:ఏఐవైఎఫ్

**మంత్రాలయం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** బీసీ హాస్టల్ లో మరుగుదొడ్లు ,త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా మారుమూల ప్రాంతాల నుండి తల్లిదండ్రులను, వారి ప్రాంతాలను వదిలి విద్యార్థు లు విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తారు. కావున విద్యార్థుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే సౌకర్యా చర్యలు చేపట్టా లని లేనిచో పెద్ద ఎత్తు న ఆందోళనలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కే. చిన్న, మండల కార్యదర్శి ఎం.రాజు పట్టణ నాయకులు డి. వెంకటేష్ , ఎం .మనోజ్, ఎం .మురళి, డి .మోహన్ ఆధ్వర్యంలో మండలం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.

## ఎంపీడీఓ గౌరీ దేవి పదవీ విరమణ

**దేవనకొండ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగం పొందిన నాటి నుండి పదవి విరమణ అనేది



తప్పనిసరిగా ఉంటుందని వెలమకూరు భాస్కర్, మల్లికార్జున గౌడ్ అన్నారు. దేవనకొండ మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహించిన గౌరీ దేవి పదవి విరమణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్ర మానికి సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీ జడ్పిటిసి లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మండల ఎంపీడీఓ గా బాధ్యతలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి సాటి అధికారుల,ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారని ప్రశంసించి అభినందించారు. ఎంపీడీవో మాట్లాడుతూ. సర్వీసులో మండల ప్రజలు,తోటి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించి సహకరించారని అందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

### సమయ పాలన పాటించినటువంటి వీఆర్వో ప్రభాకర్‌ను
## వెంటనే సస్పెండ్ చేయాలి

**మంత్రాలయం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామం నందు సమయం పాలన పాటించనటుటువంటి విఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని





ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగుల నేపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయ పాలన అందించుకున్న టువంటి విఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేసి తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఫోన్ ద్వారా మాటలుతూ సార్ ఎక్కడున్నారని అడిగితే నేను ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నాను ఎందుకు నిమిత్తం వెళ్లారు సార్ మా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించకుండా ఇష్టం సారంగా తిరుగుతున్నారు సార్ మూమెంట్ లెటర్ ఉందా అని అడగగా నీకెందుకు అంటూ అవన్నీ మీకు చెప్పాల్సిన అవసరం లేదు నేను వెళ్ళగా అక్కడే ఉన్నటువంటి విఆర్ఓ ప్రభాకర్ సార్ మీకు మూమెంట్ లెటర్ ఏమైనా ఇచ్చారా అని అడగగా మాకు ఏమీ ఇవ్వలేదని సమాధానం దాటి వేస్తున్నారు.పదకొండు గంటల సమయం కావస్తున్న రాకున్నటువంటి ఇలా ఎన్నిసార్లు చెప్పినా కూడా సమయం పాలన పాటించినటువంటి విఆర్వో పై అధికారులు స్పందించి వేంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### నిరుద్యోగులను మోసం చేస్తున్న
## కూటమి ప్రభుత్వం

**ఇన్ని నెలలు అయినా ఒక్క నోటిఫికేషన్ లేదు**

**డీఎస్సి పేరుతో కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**వైఎస్సార్సీపీ ఐటీవిభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** – కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు అయినా ఇంతవరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేకపోయిందనివైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా



అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. గుంతకల్లు పట్టణంలో ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేస్తోందనీ అన్నారు.ఇప్పటికే అనేక తాత్కాలిక ప్రభుత్వ ఉద్యోగాలు తీసివేశారు. వాలంటీర్లను గెలిస్తే పదివేలు ఇస్తాం అని మోసం చేశారు. డీఎస్సి నోటిఫికేషన్ కె పరిమితం చేశారు.ఆంధ్రప్రదేశ్ లో కొత్త పరిశ్రమలు ఏర్పాటు కావడం లేదు ఏకంగా జి ఎస్టీ లో కూడా ఆంధ్రప్రదేశ్ వెనకంజలో ఉంది ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు నాలుగు లక్షల ఉద్యోగాలు ఇస్తాం అన్నారు. ఇప్పటివరకు నాలుగువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. అదే వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో రెండు లక్షల యాభై వేల శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు. నిరుద్యోగులు అనేక మంది ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు.కనుక వెంటనే ఉపాధి మార్గాలు చూపిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం నాయకులు హరినాథ్ రెడ్డి ,విష్ణువర్ధన్, సుభాష్ రెడ్డి, తారకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మహానందమాయే..!

**కనుల పండువగా సాగిన మహానందీశ్వరుడి రథోత్సవం...అశేష భక్తజనవాహిని మధ్య కదిలిన రథం**







**మహానంది ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** నల్లమల పర్వత పాన్పుల అందాలు..నీలాకాశం నింగి అందాలకు తోడుగా మహానందీశ్వరుడి రథోత్సవం కనులపండువగా సాగింది. మహానంది దేవస్థానంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానంది క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం రథోత్సవం వైభవంగా నిర్వహించారు.శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర మహాశివరాత్రి రోజు శ్రీ కామేశ్వరి దేవిని వివాహ మాడిన స్వామివారు శుక్రవారం సాయంత్రం క్షేత్ర పురవీధుల్లో రథంపై ఊరేగారు.ఓం నమశ్శివాయ, శంభో.. శంకర అని భక్తులు నినాదిస్తుండగా రథోత్సవం కన్నుల పండుగగా సాగింది.ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథశాల వరకు పల్లకిలో మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం రథశాల వద్ద అర్చక వేద పండితులు ప్రధాన పూజ, రథాంగ హెూమము నిర్వహించారు.ఆ తర్వాత ఉత్సవ మూర్తులను రథంలో ఆశీనులు చేశారు. నంద్యాల న్యాయమూర్తి రాధారాణి,నంద్యాల ఏఎస్పి జావలి,ఈవో శ్రీనివాసరెడ్డి, రథోత్సవ పూజలో పాల్గొన్నారు.అనంతరం స్వాతిక బలిగా కొబ్బరికాయ, గుమ్మడి కాయలు సమర్పించారు.ఆ తర్వాత భక్తులు శివనామస్మరణ చేస్తుండగా..కళాకారులు పదర్శన కొనసాగుతుండగా రథం ముందుకు సాగింది.ఈ కార్యక్రమంలో మహానంది మండలం ఎంపీపీ కుమారి యశస్విని రెడ్డి, ఏఈఓ మధు, సుబ్బారెడ్డి, శశిధర్ రెడ్డి, ఆనంద మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు తనిఖీ



**మచిలీపట్నం ఫిబ్రవరి 28సూర్య న్యూస్:** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని గూడూరు సెంటర్ లో పోలీసులు అడ్డుకున్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని యస్. ఐ. బి సత్యనారాయణ హెచ్చరించారు. గూడూరు సెంటర్ వద్ద శుక్రవారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండావాహనం, డ్రైవింగ్ చేస్తున్న మైనర్లను ఆపి తనిఖీలు నిర్వహించారు. బయటికి వచ్చినప్పుడు రికార్డులు తప్పకుండా వెంట తెచ్చుకోవాలని వాహనదారుల నిబంధనలు పాటించాలని యస్. ఐ. అన్నారు.

### 10న చలో విజయవాడ...
## జయప్రదం చేయండి : సిఐటియు

**దేవనకొండ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత సార్వత్రిక ఎన్నికల ముందు సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో కై



మార్చి 10వ తేదీన చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్ జ్యోతిలక్ష్మి కోరారు . వారు మాట్లాడుతూ కనీస వేతనాలు , రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఎఫ్, ఈఎస్ఐ,మౌలిక సదుపాయాలు, ఐసిడిఎస్ లో మరిన్ని సేవల కై రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాతపూర్వకైన హామీ ఇచ్చిందని అయితే వాటిని అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే పలు దఫాలుగా అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని అయినా పరిష్కారం లభించనందున మార్చి 10వ తేదీన విజయవాడలో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంగన్వాడీ వర్కర్స్ అందరూ జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ సరోజ ,ఎర్రమ్మ, రియాభి, భార్గవి,లక్ష్మీదేవి వెంకటలక్ష్మి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### రబి సీజన్లో నష్టపోయిన...
## రైతాంగాన్ని ఆదుకోండి

**దేవనకొండ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** రబి సీజన్లో తుఫాన్ ల, వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో దిగుబడలేక తీవ్ర నష్టాన్ని గురైన వేరుశనగ, మిరప రైతులను ప్రభుత్వం



ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ డిమాండ్ చేశారు .వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ఏవో కి వినతిపత్రం అందజేశారు. సిపిఎం పార్టీ నాయకులు వీరశేఖర్ మాట్లాడుతూ రబీ సీజన్లో ప్రారంభం నుండి వరుసగా వాతావరణ పరిస్థితుల అననుకూలత నేపథ్యంలో అదేవిధంగా తుఫాన్లు ప్రభావంతో వేరుశనగ మిరప ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఎకరాకు వేరుశనగ మూడు నుంచి ఐదు బస్తాలు మాత్రమే వస్తున్నాయని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు ఉంటున్నాయని నేపథ్యంలో రబీ సీజన్లో సాగు చేసిన రైతుల తీవ్రంగా నష్టపోయారని రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ఆ పార్టీ నాయకులు శ్రీనివాసులు, రాయుడు, బలరాముడు, వీరన్న, సూర్యచంద్ర, బిస్మిల్లా చెన్నకేశవులు, రామాంజనేయులు, వెంకటనారాయణ, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

### స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో
## ఘనంగా సైన్స్ దినోత్సవం

**యాడికి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మండలంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాల



వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ తో ఫిజిక్స్ లో ఎన్నో మార్పులు, అభివృద్ధి జరిగిందని తెలిపారు. 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ రామన్ ఎఫెక్ట్ అనే సిద్ధాంతాన్ని వెలువరించారని తెలిపారు.సివి రామన్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరచిన రోజు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.రామన్ ఎఫెక్ట్ కు 1930లో నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు.1954 భారత ప్రభుత్వం సి.వి.రామన్న భారతరత్న అవార్డుతో సత్కరించిందని తెలిపారు. కార్యక్రమంలో స్టార్ పారడైజ్ హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరీ,రూప, కుమారి,మహేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయల ఎస్టీ బిల్లును కేంద్రం ఆమోదించే విధంగా తగు చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ/ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి లక్ష్మన్న**

**మంత్రాలయం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి లక్ష్మన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1956 వరకు వాల్మీకి బోయలందరూ ఎస్టీలుగా గుర్తింపబడేవారు. అప్పటి ప్రభుత్వం రాజకీయ కుట్రలో భాగంగా వాల్మీకి బోయలను ప్రాంతాలవారీగా విభజించి పాలించారు. ఉభయగోదావరి జిల్లాలు శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాలోని వాల్మీకి బోయాలను ఎస్టీలుగా గుర్తించి మిగిలిన జిల్లాలలోని వాల్మీకి బోయలను బీసీ ఏ లుగా గుర్తించారు. వాల్మీకి బోయలకు జరిగిన అన్యాయం గురించిమా ముందు తరం వారు కూడా పోరాటం చేశారు. ఇప్పుడు ప్రస్తుతం మేము కూడా 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి హెూదాలో నారా చంద్రబాబు నాయుడు వాల్మీకుల యొక్క స్థితిగతులను అధ్యయనం చేయడానికి సత్యపాల్ కమిటీని ఏర్పాటు చేశారు ఆయన రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయాల స్థితిగతులను విచారించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. అదే సమయంలో అప్పటి ఎస్టీ కమిషన్ చైర్మన్ కా రెమ్ శివాజీ తో కూడా వాల్మీకి బోయల స్థితిగతులపై అధ్యయనం చేయించారు.అప్పటి ఎస్టీ కమిషన్ చైర్మన్ కారింమ్ శివాజీ కూడా రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేసి రాష్ట్రంలో వాల్మీకి బోయల స్థితిగతుల గురించి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు కి సమర్పించడం జరిగింది.దీన్ని ఆధారంగా చేసుకొని ఎన్ చంద్రబాబు నాయుడు అప్పటి ముఖ్య మంత్రి హెూదాలో రాష్ట్ర అసెంబ్లీలో ఎస్టీ బిల్ గురించి చర్చించి అసెంబ్లీలో వాల్మీకి బోయల ఎస్ టి బిల్ పాస్ చేసి కేంద్రానికి పంపడం



జరిగింది.ప్రస్తుతం వాల్మీకుల బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది గనుక ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వాల్మీకి బోయల ఎస్టీ బిల్లుపై ప్రస్తుత భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో చర్చించి వాల్మీకి బోయల ఎస్టీ బిల్లును లోక్ సభ లోను, రాజ్యసభలోను వాల్మీకుల ఎస్టీ బిల్లును ఆమోదించే విధంగా గట్టి కృషి చేయాలని వాల్మీకి బోయల అందరి తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు కూడా స్పీకర్ తమకు సమయం ఇచ్చినప్పుడు వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు గురించి గళమెత్తాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎమ్మెల్సీలు కూడా పెద్దల సభలో వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు గురించి మా తరఫున గళం వినిపించాలని కోరుచున్నాము. ఈసారి తప్పకుండా వాల్మీకి బోయల ఎస్టి బిల్లు కేంద్రంలో పాస్ అవుతుందని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి లక్ష్మణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎందుకనగా ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ వీరిద్దరూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో అత్యంత సన్నిత సంబంధం ఉంది. నారా చంద్రబాబునాయుడు , శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ వీరిద్దరిని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్కువ అభిమానిస్తారు, ఎక్కువ విలువ ఇస్తారు. వీరిద్దరూ నరేంద్ర మోడీ తో వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు గురించి ఒక్క మాట చెబితే చాలు వాల్మీకి బోయల ఆశలు నెరవేరినట్లే నని భావిస్తాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మా వాల్మీకి బోయాల యువతరం నాయకులు ఉద్యమాలు, సమావేశాలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పుడిప్పుడే మా ఉద్యోగ సంఘాల నాయకులు కూడా చైతన్యం అయ్యి ముందుకు వస్తున్నారు. వీరందరి సహకారంతో వాల్మీకుల ఎస్ టి బిల్లు తప్పకుండా కేంద్రంలో పాస్ అవుతుందని వాల్మీకి బోయల రాష్ట్ర అధ్యక్షుడు బి లక్ష్మన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మన వాల్మీకి యూత్ నాయకులు పోరాటం చేస్తున్నారు వారికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది మేము సిద్ధంగా ఉన్నాము. ఈ సమావేశంలో వాల్మీకి ముఖ్య నాయకులు బివి రవిచంద్ర, బి రాఘవేంద్ర, బి వరప్రసాద,జి వెంకటేష్, జి దుల్లయ్య, అంజి, గిడ్డయ్య, అడవిరాగు, పవన్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 01 మార్చి, 2025

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

## మానవ ప్రగతికి మూలం విజ్ఞాన శాస్త్రం...జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్

**గుంతకల్లు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని వై.టీ చెరువు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని ముందుగా సర్.సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ప్రసంగిస్తూ సైన్సే ప్రగతికి దిక్సూచి అని సైన్స్ ఫలాలు ఏ కొద్ది మందికి పరిమితం కాకూడదని అవి సమస్త మానవాళికి అందాలని పేర్కొన్నారు. విద్యార్థులు భారతదేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త సర్.సివి రామన్ ని ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న వస్తువులతో సృజనాత్మకమైనటువంటి ఆలోచనలతో ప్రయోగాలు చేస్తూ శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మూఢన మ్మకాలపై నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శనలో గాజు పెంకులపై నడవడం, నోటి నుండి ఆత్మలింగాలు తీయడం





,శూన్యంలో విభూతి సృష్టించడం ,నీటి నుండి మంటలు రప్పించడం మొదలైనవి ప్రదర్శించి విద్యార్థులను విశేషంగా అ కట్టుకున్నారు.అనంతరం సైన్స్ ఫెయిర్ లో పాల్గొని విద్యార్థుల యొక్క ప్రతిభను అభినందించారు. సైన్స్ టీచర్లను సన్మానించారు ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మహిళా అధ్యక్షురాలు జి ధరణి యాదవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీనివాసులు,శ్రీరామప్ప, వాణి ఈశ్వరి, యమునారాణి, భాషా, ప్రతాప్,యాస్మిన్, శ్రీనివాసులు. రాజన్న,,కృష్ణారావు, రమేష్ బాబు, సుధారాణి, రహమత్ బి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ దినోత్సవ వేడుకలు

**బిక్కవోలు ఫిబ్రవరి28 సూర్య న్యూస్:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో శుక్రవారంకుట్టుమిషన్ సృష్టికర్త విలియం హెూ జన్మదినం




పురస్కరించుకుని టైలర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్ల సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో విలియంహెూ చిత్రపటానికి దర్జీలంతా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టైలర్ల సంఘ అధ్యక్షుడు చింతపల్లి భద్రరావు మాట్లాడుతూ రెడీమేడ్ రంగం బాగా అభివృద్ధి చెందడంతో టైలర్లు గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నారని తమను అన్నివిధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రుణాలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరులో దర్జీలకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్లను సత్కరించారు.కార్యక్రమంలో మండల టైలర్ల సంఘ అధ్యక్షుడు వానపల్లి గౌరి శంకర్,కార్యదర్శి పి. సోమశేఖర్ (చిన్నా టైలర్) , ఉపాధ్యక్షుడు ఎస్.వి.వి. సత్యనారాయణ, ఒ వి. రమణ, ఇందన వెంకట రమణ, సూరిబాబు, ఆతవ అప్పారావు తదితర సంఘ సభ్యులతో సహా అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**: రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం ఫిబ్రవరి 28సూర్య న్యూస్** పట్టణంలో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణానికి చెందిన గుండా బాల ఆంజనేయులు పుట్టినరోజు





సందర్భంగా వారి కుటుంబ సభ్యులు .సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భం గా అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు. సమాజ సేవకులు జయశంకర్. మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు శంకర్. మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146. 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయ ప్రకాష్, జయశంకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

**పెద్ద పప్పూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** మండలపరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గార్ల దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మరియు పెద్ద యక్కలూరు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఇతర పాఠశాలల లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 97మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు పెద్ద యక్కలూరు డి . రాజ శేఖర్, టీ.సుదర్శనా చార్యులు గార్లదిన్నె,లక్ష్మన్నబాలగురప్ప,చిన్న పుల్లన్న , పెద్ద పప్పురు హెచ్ ఎమ్ ఆదినారాయణ రెడ్డి ,పెద్ద పప్పూర్ రికార్డు అసిస్టెంట్ నవీన్, పెద్దాయక్కలూరు ఉపాధ్యాయులు మల్లిఖార్జున, యస్ .రవీంద్ర. పెద్దపప్పూరు ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు, కే.అక్కమ్మ ,చంద్రకళ తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సిబ్బందిపాల్గొన్నారు.

### 111శాతం ఉత్పత్తి సాధించిన

# మణుగూరు ఏరియా


**మణుగూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** ఈ నెలలో మణుగూరు ఏరియా 111 శాతం ఉత్పత్తి సాధించిందని ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ పేర్కొన్నారు. శుక్రవారం జిఎం కార్యాలయ



సమావేశ మందిరంలో విలేకరులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల 16 వేల 500 టన్నులకు గాను 12 లక్షల 38 వేల 043 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే 01 ఏప్రిల్, 2024 నుండి 28 ఫిబ్రవరి, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 115 లక్షల 92 వేల టన్నుల లక్ష్యానికి గాను 112లక్షల 13 వేల 595 టన్నులు వెలికితీశామన్నారు. అంటే 97 శాతం సాధించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో మణుగూరు ఏరియా 11 లక్షల 79 వేల 815 టన్నులను రవాణా చేయటం జరిగిందన్నారు. 01 ఏప్రిల్,2024 నుండి 28 ఫిబ్రవరి, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ గా 106 లక్షల 19 వేల 915 టన్నులు రవాణా చేశామన్నారు. ఫిబ్రవరి నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 14 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 97 % తో 13 లక్షల 53 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. 01 ఏప్రిల్, 2024 నుండి 28 ఫిబ్రవరి, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ గా 154.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 127 లక్షల 94 వేల క్యూబిక్ మీటర్లు అనగా 83 % ఓబి వెలికి తీయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, జిఎం(ఐఈడి) కే. వెంకట్ రావు, డిజిఎం(ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధా, డా. శేషగిరి, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్సడే దినోత్సవం

**పామిడి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి ట్రినిటి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు లో ఘనంగా జాతీయ సైన్స్ డే. నిర్వహించారు ఈ క్యాక్రమం లో ముఖ్య అతిధిగా



/ స్కూల్ కరస్పాండెంట్ ఆర్థర్ లూయిస్ ప్రారంభించారు విద్యార్థులు తమ ప్రతిభతో ఎన్నో వైజ్ఞానిక ప్రదర్శనలు చేసారు. స్కూల్ హెడ్ మాస్టర్ బి. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా స్కూల్ లో సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా ఎన్నో చేస్తామని తెలియజేశారు.అలాగే విద్యార్థులలో ప్రతిభను వెలికి తీస్తాం- 2011-12 - 10వ తరగతి చదివిన స్టూడెంట్ ఎర్రి స్వామి అనే విద్యార్థి డి అర్ డి ఎ లో సైంటిస్ట్ గా పని చేస్తున్నారు అందుకు మాకుచాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు అలానే విద్యార్థులు మెరుగైన ప్రతిభతో చాలా అద్భుతంగా చేశారు అని తెలియజేశారు అందుకు గాను విద్యార్థుల ప్రతిభను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరిగింది ఇందులో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీలో సూచనలు పాటించండి

**: ఎంపిడివో రాణేమ్మ**

**సి.బెళగల్ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మండలంలోని పింఛన్ పంపిణీ చేసే అధికారులకు ఎంపీడీవో రాణేమ్మ కొన్ని కీలక సూచనలు సూచించారు. మండలంలోని



ప్రతి గ్రామంలోని పింఛన్దారులకు పంపిణీ సమయంలో పింఛను పంపిణీ చేసే అధికారులు, వాకాటి కరుణ ఐఏఎస్, సెర్ప్ ముఖ్య కార్యా నిర్వహణ అధికారి సూచనలను తప్పకుండా పాటించి పింఛన్ పంపిణీ చేయాలని తెలియజేశారు. పింఛను పంపిణీ చేసే అధికారులు ఈ సూచనలను తప్పకుండా అనుసరించాలి. పింఛను పంపిణీ చేసే సమయంలో పింఛన్దారులకు 20 నిమిషాల ఆడియో సందేశాన్ని తప్పకుండా వినిపించాలని, పింఛన్దారుల ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేయాలని. పింఛన్దారుల ఇంటి దగ్గర నుండి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిన జరిగినప్పుడు ఎందుకు 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పింఛన్ పంపిణీ చేస్తున్నారో కారణాలను మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేయాలని తెలియజేశారు. పింఛన్ పంపిణీ చేసే అధికారులు పింఛన్ పంపిణీ ఉదయం 6 గంటలకు బదులుగా ఉదయం ఏడు గంటలకు ప్రారంభించవలెను. పై సూచనలను మండలంలోని ప్రతిపించిన అధికారి పాటించాలని సి బెళగల్ మండలం ఎంపీడీవో రాణెమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు




**దేవనకొండ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ముగితాత ఫంక్షన్ హాల్లో ఘనంగా టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్లను సన్మానం నిర్వహించి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ రంగన్న హాజరై వారు మాట్లాడారు. స్వయం ఉపాధి మీద జీవనం సాగించే టైలర్లు ఏకతాటిపై పోరాటాలు సాగించినపుడే ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలను అందుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజా సాబ్, భాష, మోదీన్, తిరుపతి, సీనియర్ టైలర్లు పాల్గొన్నారు.

# వార్షిక బడ్జెట్ సమగ్ర అభివృద్ధికి కొత్త దిశ

**జనసేన పార్టీ పార్టీ నాయకులు మాదాసు మురళి**



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ సమగ్ర అభివృద్ధికి కొత్త దిశ అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో మాదాసు మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక 2025-26 ?3.22 లక్షల కోట్ల బడ్జెట్ శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, మహిళా సంక్షేమం, బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమం, హౌసింగ్ వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయించి పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు. ప్రతి కుటుంబానికి 25 లక్షలు వైద్య భద్రత కల్పించడం జరిగిందన్నారు. బీసీల సంక్షేమానికి ?47,456 కోట్లు కేటాయించి బీసీలకు వెన్నుముకగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు ?1,228 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు ఆసరాగా ఉంటుందన్నారు. పాఠశాల విద్యాశాఖకు నిధులు కేటాయించడమే కాక ఉచిత విద్యుత్ అందించడం పేద విద్యార్థులకువిద్యను ప్రోత్సహించడమేనన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు పై హర్షనీయం



**దేవనకొండ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు పై అభినందనీయమని వాల్మీకి చైర్మన్ కప్పట్రాళ్ల బోజ్జమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన 3,2,2359 కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ సామాజిక వర్గాలకు అధిక నిధులు కేటాయించడం వ్యవసాయానికి గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేయడం రోడ్లు ఆరోగ్యం ఇది అనుకూలమైన బడ్జెట్ అని ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# లక్షలు ఆదాయం వున్నా అభివృద్ధి సున్నా..!


**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** తిరువూరు పట్టణం లోని బస్టాండ్ సెంటర్ లో శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం కు గ్రహణం వీడదా,లక్షలు అదాయం వున్నా దేవాలయం అభివృద్ధి ఏది (సున్నా)ఈ దేవస్థానం అధీనం లో.19 దుకాణాలు ఉన్నాయి. గడువు ముగిసి మూడేళ్లు కావస్తున్నా దుకాణాలకు వేలం పాట నిర్వహించని వైనంచేతులు



మారుతున్న దుకాణాలతో దళారులు జేబులు నింపుకుంటున్నట్లు విమర్శలు,దేవుడికి శతగోపం దళారులకు నైవేద్యంగా మారిన పరిస్థితి,పట్నంలో ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నశ్రీ రామలింగేశ్వర దేవస్థానము ప్రభుత్వం ఏదైనా శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి విషయమై రాజకీయ అధికార యంత్రాంగం పట్టించుకోవటం లేదని విమర్శలు.వర్షా కాలం వచ్చిందంటే పట్టణం లోని వరద నీరు గర్భ గుడిలోకి వస్తున్న వైనం ప్రధాన రహదారి కి ఆనుకుని వున్న ఈ దేవాలయం రోడ్డుకు దిగువన ఉండటం తో మురుగు నీరు తో స్వామి వార్లకు తప్పని తిప్పలుగత వైసిపి ప్రభుత్వం లో అప్పటి ఎమ్మెల్యే రక్షణ నిధి దృష్టికి సమస్య తీసుకు వెళ్లినా ఇదిగో,అదిగో అంటూ కాలం వెళ్ళ బుచ్చిన పరిస్థితిఎన్నికల ముందు దేవుళ్ళ ను దర్శించు కుని అది చేస్తాంఇది చేస్తాం అంటూ ప్రగల్భాలు పలికి గెలుపు తర్వాత కనుమరుగైన నాయకులు,నేటి పాలకులు కూడా హంగులు ఆర్భాటాలు తప్ప అభివృద్ధి లేదని భక్త జనులు ఆగ్రహం!శ్రీరామ లింగేశ్వర స్వామి వార్లకు ఆస్తులు ఎన్ని ఉన్నా ముఖ్య మైన రోజుల్లో సైతం ప్రసాదం,అన్నదాన సంతర్పణ కు దాతలు విరాళాలు కోసం ఎదురు చూపులు ఈదుస్థితి పట్ల ముక్కున వేలేసు కుంటున్న శివయ్య భక్తులు...

# ప్రతిభ కనబర్చిన ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

**గుంతకల్లు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల (స్వయం ప్రతిపత్తి) లో వి.బాల నారాయణ, బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్), ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మహారాష్ట్ర లోని కొల్హాపూర్ యూనివర్సిటీలో 16-2-2025 నుండి 22-2-2025 వరకు జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని, మంచి ప్రతిభను కనబరిచి, మెరిట్ సర్టిఫికెట్ను సాధించిన సందర్భంగా



ప్రిన్సిపాల్ డా.ఎ. లక్ష్మయ్య మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ ఆ విద్యార్థినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఓబులేషు, సీనియర్ వాణిజ్య అధ్యాపకులు డా.పి.జనార్దన్ శాస్త్రి, అకాడమిక్ కోఆర్డినేటర్ శివ శంకర్ శర్మ, అధ్యాపకులు ఎం బసవరాజు, ఎన్.ఎ.అల్తాఫ్ పాల్గొనడం జరిగింది.

## గోరంట్ల మండల వ్యాప్తంగా వేసవిలో తాగునీటి

# సమస్య రాకూడదు-ఎంపిడిఓ నరేంద్ర కుమార్

**గోరంట్ల ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మండల వ్యాప్తంగా వేసవిలో ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలనిచ తాగునీటి సమస్య రాకూడదని మండల అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశం భవనంలో మండలాధ్యక్షురాలు ప్రమీళ మూర్తి అధ్యక్షతన తాగునీటి సరఫరాపై అధికారులు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఆశించిన మేరకు వర్షాలు కురవలేదని వెల్లడించారు. దీంతో భూగర్భజలాలు అందుబాటులో లేని స్థితిలో ఉన్నాయని వివరించారు. ఈ వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. అందుకు సర్పంచులు,కార్యాదర్శులు వేసవిలో తాగునీటి సరఫరా సమస్యను అధిగమించడానికి ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టకరించారు. నీటి కొరత ఉన్న గ్రామాల్లో నీరు లభ్యమయ్యే ప్రాంతాన్ని గుర్తించి బోర్ బావులు



తవ్వించాలని వెల్లడించారు. గోరంట్ల పట్టణ పరిధిలో ప్రస్తుతానికి నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని వివరించారు.ఇదిలా ఉండగా.. గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం నీటి సమస్య వివరించారు. పట్టణంలో ప్రజలు పారిశుద్ధ్యంపై అసలు శ్రద్ధ కనబర్చడం లేదని, మురికి కాలువల్లోనే దిండులు, బెడ్లు వేసి ఆటంకంకలి గిస్తున్నారని, సక్రమంగా పన్నులు చెల్లించడం లేదంటూ విశ్లేషించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏమి చేస్తున్నారో ఒకసారి ప్రశ్నించుకోవాలని చెప్పడంతో పలువురు నాయకులు ఆయన తీరును వ్యతిరేకించారు. ఈ సందర్భంగా కార్యదర్శిని పలువురు నిలదీశారు. ఎక్కడైన సమస్య ఉంటే ముందస్తుగా సమాచారం ఇస్తే తాము సైతం వస్తామని, సమస్య లేకుండా చేస్తామని చెప్పడం సద్దుమణిగింది. ఈ సమావేశంలో గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మండల ఇంజనీర్ మోహన్, ఇ.ఒ.ఆర్.డి శివన్నతో పాటు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కూటమి నాయకులు మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తం రెడ్డి, బీర వేణుగోపాల్ రాయల్, వృషభ దేవుడు, అనుమోలు హరి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### తపోవన్ ప్రైవేటు విద్యాలయంలో...

## విద్యార్థుల సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** పట్టణంలో గల తపోవన్ ప్రైవేటు విద్యాలయంలో నర్సరీ నుండి తొమ్మిదొవ తరగతి వరకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడం కోసం సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారామౌంట్ వ్యవస్థాపకులు వెనిగలా సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సైన్స్ నైపుణ్యాని వెలికి తీయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మందాడపు సుధీర్ మాట్లాడుతూ ఎనిమిది వందల ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేసారని అన్నారు.వీటిలో సైన్స్ తో పాటు రోబో టిక్స్ మరియు కోడింగ్ ల తయారే ప్రత్యేక ఆకర్షణగా ఈ ఎగ్జిబిషన్ లో ముందు భాగంలో ఉందన్నారు.విద్యార్థుల ప్రతిభకు క్లాసుల వారికి మంచి ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులకు ఇద్దరుకు బహుమతులను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తపోవన్ ప్రైవేటు విద్యాలయం డైరెక్టర్ లు మందాడపు రాధాకృష్ణ,మందాడపు శ్రీనివాసరావు లు మరియు ప్రైవేట్ స్కూల్స్ విద్యా సంస్థల యూనియన్ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి కొమ్మరగిరి భరద్వాజ మరియు జగ్గయ్యపేట కార్యదర్శి షేక్ కాలేషా, పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దీన్నేపాటి గంగమ్మ జాతర కు ఏర్పాట్లు పూర్తి

**పులివెందుల ఫిబ్రవరి28సూర్య న్యూస్ :** పట్టణంలోని వెంకటపురం వద్ద ఉన్న కదిరి రోడ్డులో వెలసిన శ్రీ దిన్నెపాటి గంగమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లను పూర్తి చేశారు. శనివారం జరిగే ఈ జాతరకు పూజారి వెంకటనారాయణ స్వామి ఆధ్వర్యంలో నిర్వాహకులు ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఈ జాతరను నిర్వహిస్తున్నామని జాతరలో బండలాగుడు పోటీలతో పాటు ఇతర కార్యక్రమాలు కూడా ఉన్నట్లు తెలియజేశారు .సాయంత్రం సమయంలో అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు శనివారం తెల్లవారుజాము నుంచి అమ్మవారికి అభిషేక అర్చన కార్యక్రమాలను నిర్వహిస్తారని భక్తాదులు తెల్లవారుజాము నుంచి ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొనవచ్చు అని పేర్కొన్నారు అలాగే మధ్యాహ్న సమయంలో అన్న సంతర్పణ కూడా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని భక్తులందరూ జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.



## సబ్సిడీ ద్వారా నాటు కోళ్లు పంపిణీ

**పామిడి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా అధికారంలోకి వస్తే కోళ్లు పంపిణీ చేస్తామని చెప్పారు అందులో భాగంగానే శుక్రవారం మండలంలో పోలేపల్లి తండా మగిరి ఎగువ తాండ దిగువ తాండ నీలూరు గ్రామాలలో ఉన్న గిరిజనులకు డి ఆర్ డి ఏ సహకారంతో లబ్ధిదారులకు కోళ్లు పంపిణీ చేశారు అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికీ మంచి చేయాలంటే కేవలం ఎన్డీఏ కుటుంబ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మరోసారి నిరూపించారు ఎందుకంటే నారా చంద్రబాబు నాయుడు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా పరిపాలన ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంఘం సమస్త డైరెక్టర్ రమేష్ నాయక్ ప్రభాకర్ చౌదరి , గౌస్ పీరా ,వెటర్నరీ డాక్టర్లుసాయి, సుప్రజ,నల్లప్ప, పార్టీ నాయకులు వెంకటరామిరెడ్డి, ప్రతాపరెడ్డి,వాల్మీకి గోపాల్, తేల్ భాష పాలెం తండా సర్పంచ్ వెంకటేష్ జనసేన పార్టీ నాయకులు రాము, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




### రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో

## మౌలిక వసతులు

**: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం ఫిబ్రవరి 28సూర్య న్యూస్:** కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులను వివరిస్తూ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరుగుతున్న దృష్ట్యా అదనంగా మంచాలు, ఎక్సరే వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లో బెడ్లు, టేబుళ్ళు, ఐసియు బెడ్లు వంటివి అవసరం ఉందని కలెక్టర్కు తెలిపారు. రూ.20 లక్షలతో ఎక్సరే సీఆర్ సిస్టమ్, అదేవిధంగా మిగిలిన పరికరాల కొనుగోలుకు మరో రూ.25 లక్షల సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జయకుమార్, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక మెరుపు దాడులు

**మచిలీపట్నం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ,వై.శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు, పి .వెంకటేశ్వరమ్మ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది మచిలీ పట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గూడూరు మండలం, ఆర్.వి.ల్లి గ్రామంలో నాటు సారా తయారీకి ఉపయోగించు సుమారు 210 లీ. పులిసినబెల్లపు ఊట తోమురాల.ఈశ్వరరావును, పోసిన వారి పాళెం గ్రామంలో సుమారు 300 లీ. బెల్లపు ఊట తో అమృత.నాగరాజు లను అదుపులోకి తీసుకొని, కేసులు నమోదు చేసి స్టేషన్ అప్పగించినారు.సదరు పులిసిన (సుమారు 500 లీ.) బెల్లపు ఊటను నేర స్థలము నందే ధ్వంసం చేయుటజరిగినది. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ యం .రామ శేషయ్య సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

**వ్యవసాయం, నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం హర్షణీయం...సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ**

**గన్నవరం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 3,22,359 కోట్లతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలా వుందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ ఈరోజు మధ్యాహ్నం విజయవాడలోని సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ వై.సి.పి. చేసిన విధ్వంసాలనుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్ళను, సంక్షిప్త పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. ఈ బడ్జెట్ లో రైతులకు అతి ముఖ్యమైన జలవనరుల శాఖకు 18,019 కోట్లు, పోలవరం ప్రాజెక్టు కోసం 6,705 కోట్లు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా 48,341 కోట్లతో ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ అందులో అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్ పథకం అమలుకు 9400 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి 12,773 కోట్లు, ఉపాధి హామీకి 6,026 కోట్లు కేటాయించటం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అట్లాగే పాఠశాల విద్యాశాఖ కు 31,805 కోట్లు, గ్రామాల అభివృద్ధి కొరకు పంచాయితీ రాజ్ శాఖకు 18,847 కోట్లు, జలజీవన్ మిషన్ కు 2,800 కోట్లు, ఇంధన శాఖకు 13,600 కోట్లు, ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లకు 27,518 కోట్లు, తల్లికి వందనం కోసం 9,407 కోట్లు కేటాయించటం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ వలన సాగుకు అవసరమైన పెట్టుబడి ఎతుక్కొనవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందించటం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రైతు సంక్షేమమే ప్రాధాన్యత అనే విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించి, పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపటం చారిత్రాత్మకమన్నారు. అలాగే ఈ బడ్జెట్ లో విద్య, సాగునీటి రంగం, ఐ.టి., పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనవంటి ఇతర రంగాలకు భారీ కేటాయింపులు చేయటం హర్షణీయమన్నారు. 2014-19 మధ్య టి.డి.పి. ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే 2019-24 మధ్యలో వై.సి.పి. ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసిందని, జగన్ పాలనలో మూలధన వ్యయం 60 శాతానికి తగ్గిందని మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి ప్రస్తుత బడ్జెట్ లో మూలధనం వ్యయం నిధులు పెంచి 40,635 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు.



## మద్యం మత్తులోనే వ్యక్తి మృతి




**పులివెందుల ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని తుమ్మలపల్లెలో గంగమ్మ జాతరలో ఒక వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సంఘటనపై పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు విచారణ చేపట్టారు, సిరి బండి లాగే సమయంలో సుదర్శన్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బండి చక్రాల కింద పడి తీవ్ర గాయాలు కాగా వెంటనే ఆస్పత్రికి తరలించే సమయంలో మృతి చెందాడు అని తెలిపారు, మృతి చెందిన వ్యక్తి మద్యం సేవించడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, ఈ సంఘటనపై విచారణ చేపట్టామని సిఐ నరసింహులు అన్నారు.

## పగిడేరు గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు

**మణుగూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ప్రాణాంతకమైన వ్యాధులకు వైద్య పరీక్షలు చేయించుకోలేని గిరిజనుల సౌలభ్యం కొరకు ఈ మెగా హెల్త్ క్యాంపులు ఎంతో దోహదం చేస్తాయని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐటీడీఏ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకం ద్వారా ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి శిబిరానికి వచ్చిన గిరిజన మహిళలతో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు కార్పొరేట్ స్థాయిలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి దానికి సంబంధించిన మందులు అందజేసి ప్రమాదకరమైన జబ్బులను నయం చేయడానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ భయంకరమైన జబ్బులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులచే వివిధ రకాల స్కానింగ్లు చేయించి రోగ నిర్ధారణ అయితే వాటికి సంబంధించిన మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీల ప్రత్యేక ప్రత్యేక స్కానింగ్, సాత్విక కంటి పరీక్ష, చిన్నపిల్లల, చర్మవ్యాధి, చెవి, గొంతు వైద్య నిపుణులచే ఉదయం 10.00 గంటలనుండి 3 గంటలవరకు ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ (61), అవసరమైన ల్యాబ్ టెస్ట్ చేయడం జరిగిందని, 460 మంది పేషెంట్లకు వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి సరిపడా మందులు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు అన్ని విభాగాలను పరిశీలించి వీలయినంతవరకు మారుమూల గ్రామాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ భాస్కర్, ప్రోగ్రాం అధికారి బాలాజీ, డాక్టర్లు నిశాంత్, సాత్విక, సంజీవరావు, విజయ్, రాజశేఖర్, విక్టర్, ఖిల్లా, శైలేష్, సిబ్బంది పాయం శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, లింగా నాయక్, రాముడు, రవి, వెంకన్న, వాణి తదితరులు పాల్గొన్నారు.





## అధికార నందిపై ఆదిదేవుని వైభవం

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 28సూర్య న్యూస్ ాా:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం ఆదిదేవుడు అధికార నందిపై పురవిహారం చేశారు. ఆదిదేవుని దేవేరి జ్ఞానప్రసూనాంబదేవి కామధేనువుపై ఆయనను అనుసరించారు. అంతకు మునుపు అలంకార మండపంలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుని అధికార నందిపై పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని కామధేనువు పైనా అధిష్టించి పురవిహారానికి తీసుకు వచ్చారు. మూషిక వాహనంపై వినాయకుడు, చప్పరాలపై శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప స్వామి, అమ్మవార్లను అనుసరించారు. మంగళవాయిద్యాలు, మేళ తాళాల మధ్య పురవిహారానికి వచ్చిన ఆదిదంపతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతుల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**నేడు సభాపతి కల్యాణం..** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సాలను పురస్కరించుకుని 9రోజైన శనివారం సభాపతి కల్యాణం నిర్వహించనున్నారు. సభాపతిగా పిలువబడే నటరాజస్వామికి శివకామసుందరితో కల్యాణం నిర్వహిస్తారు. ఈ కల్యాణం ఆలయ ప్రాంగణంలోని 16కాళ్లు మండపం వద్ద జరుగుతుంది. ఇక సభాపతి కల్యాణం జరిగే రాత్రిని ఆనందరాత్రిగా వ్యవహరిస్తారు. నాగభూషణుడు నటరాజుగా ఆనంద తాండవం చేస్తాడు. నారద తుంబరుడు, సకల యక్ష, గాంధర్వ గానంతో, వాయిద్య ఘోషలతో ఆనందరాత్రి వేళ కైలాసగిరులు ప్రతిధ్వనించనున్నాయి.





## వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా బడ్జెట్

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్**

**వేంపల్లి ఫిబ్రవరి28సూర్య న్యూస్ :** ప్రజల అకాంక్షలకు అద్దం పట్టేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు.అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా కేటాయింపుల చేశారని చెప్పారు.గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదెలు చెస్తే %చీణూ% ప్రభుత్వం కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్ లో 48 వేల కోట్లు కేటాయింపులు చేశారని చెప్పారు.మొత్తం బడ్జెట్ లో 6 శాత0 ఆరోగ్యం ,వైద్యవిద్యకు నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. 3.22 లక్షల బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం కోసం 9407 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు.దీపం 2.0క్రింద 2601 కోట్లు ఇచ్చారని అన్నారు.తెలుగుబాషా అభివృద్ధి కి 10 కోట్లు కేటాయించారని అన్నారు.సామాజిక పెన్షన్ల కోసం 27518 కోట్లు కేటాయించారని చెప్పారు.డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్టం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ?




# మైనింగ్ త్రవ్వకాలలో గాలి కొదిలేసిన నిబంధనలు

**రాంకో హౌసింగ్ కాలనీ ని ఏర్పాటు చేయాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :**జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో రాంకో సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం యాజమాన్యం వారు సున్నపురాయి త్రవ్వకాలు కోసం పర్యావరణ పరిరక్షణ ప్రజాభిప్రాయ సేకరణని చేపట్టింది.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ముఖ్య అతిథిగా యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశా ఐఏయస్ మరియు నందిగామ ఆర్.డి.ఓ రవీంద్ర, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ లు పాల్గొన్నారు.ఈ ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ రాంకో సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం ప్రజలకు చేస్తున్న కొన్ని సేవల గురించి కొనియాడారు.ఇదే సందర్భంలో రాంకో సిమెంట్ యాజమాన్యం వారు జగ్గయ్యపేట ప్రాంతంలో సియస్ఆర్ నిధుల నుండి గృహాలు లేని నిరుపేదల కోసం ఉచితంగా రాంకో వారు గృహాలను మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.వృక్షో రక్షితి రక్షితః అన్న పెద్దల మాట గుర్తు చేస్తూ సహజ వనరులు,సహజ సంపదను కాపాడుకోవటానికి వృక్షాలను పెంచి, గ్రీన్ బెల్ట్ డెవలప్ చేయాలన్నారు.కాలుష్య నియంత్రణా మండలి అనుమతులు మంజూరు చేసిన తరువాత ఈ ప్రాంతంలో ఏమి జరుగుతుందో అధికారులు పర్యవేక్షణ చేయటం లోపభూయిష్టంగా ఉందన్నారు.సున్నపు రాయి కోసం లోతైన గుంతలను సిపిఐ తరుపున పరిశీలించామని,కాని లోతైన గుంతలను తీసిన తరువాత యాజమాన్యం వారు వాటిని గాలికి వదిలేయడంతో భూగర్భ జలాలు అంతరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు.లోతైన గుంతలలో సమీప దూరం లో గల పాలేరు వాగు నీరు చేరడంతో ఈ ప్రాంతం అంతా తట్టాకంలా కానిస్తుందన్నా రు. ఇప్పటికైన అధికారులు కాలుష్య భారి నుండి ప్రజలను కాపాడే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్ర మం లో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప,జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు,ఏవైఐయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠ ప్రసాద్,పట్టణ నాయకులు షేక్ అసదుల్లా,మెటికల శ్రీనివాసరావు, ఏవైఐ యఫ్ నాయకులు యంద్రాతి భాను తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## కోటగడ్డ ఆర్ అండ్ బి రోడ్డు పనుల్లో

# నాణ్యత డొల్లా ...!

**బీటీ రోడ్డు ఇంచు మందం కూడా వెయ్యకుండానే ఆదరా బాదరాగా పనులు పూర్తి...!**

**రోడ్డు మనుగడ ప్రశ్నర్థకం**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** గత బిఆర్ ఎస్ ప్రభుత్వం 2023–24సంవత్సరంలో మండలంలోని దామర చెరువు నుండి కోటగడ్డ ఆర్ అండ్ బి రోడ్డు





పనుల గాను అధికారులు సుమారుగా 3 నుంచి 4 కోట్ల రూపాయల నిధుల వెచ్చించారు, రోడ్డు మధ్యలో కల్వర్టు లు,బీటి రోడ్డుకు,కలిపి సుమారుగా 3 కిలోమీటర్లు పనులకు అధికారులు ఎస్టిమేట్ వ్యయంతో టెండర్ ద్వారా సదరు కాంట్రాక్టర్ పనులు పొందగా,ఈ మద్యం కాలంలో సదరు గుత్తేదారులు ఆదరాబాదరాగా పనులు మొదలు పెట్టి పూర్తి చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.బీటీ రోడ్డు పనులలో లేయర్ ల వారిగా పలు ధఫాలుగా వివిధ రకాల కంకరను పరిచి రోలింగ్, క్యూ రింగ్ చేసి, అనంతరం బీటి వేయాలి.బీటి వేసే ముందు పైన తేలిన పాత కంకర రోడ్డు పై మట్టి,చెత్త,చెదారం లేకుండా తొలగించి శుభ్రం చేసి రోడ్డు నిర్మాణం చేయవలసి ఉండగా, అవేమీ పట్టించుకోకుండా సదరు కాంట్రాక్టర్ ,బీటీ రోడ్డు ఇంచు మందం కూడా వెయ్యకుండా పనులు పూర్తి చేసినట్లు రైతులు,వాహన దారులు ఆరోపిస్తున్నారు. కోట గడ్డ రోడ్డు మధ్య, మధ్య లో పంట కాల్వల నిమిత్తం మోరీల నిర్మాణం కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం ఇసుక, డస్టు తో కల్వర్టు నిర్మాణాలు చేశారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.కోటగడ్డ బీటి రోడ్డు ఎన్ని రోజులు ఉండదు–గంగావత్ రాంచంద్రు. రైతు రోడ్డు పక్కనే మా పొలంలో మట్టి తీసి రోడ్డుకు పోసుకున్నారు.పొలంలోకి వెళ్లాలంటే బొందలు చేశారు.పొలంలోకి పోయేందుకు పది వేలు పెట్టి స్వంతంగా పైపులు కొనుగోలు చేసి వేసుకున్నా. బీటి రోడ్డు నిర్మాణం ఇంచు మందం కూడా వేయలే.గంగావత్ మేగ్యా. బీటి రోడ్డు ఇంచు మందం కూడా వేయలే.. మట్టి పైన బీటి పలుచగా పరిచారు.రోడ్డు పై నెల రోజులు వాహనాలు తిరిగితే ఎక్కడికి పెచ్చులు అక్కడే లేచి పోతది.కోట్లు ఖర్చు పెట్టి పనులు ఇట్లా చేస్తారా..ఎవరైనా..రోడ్డు వేసేటప్పుడు అధికారులు ఎవరు కూడా పర్యవేక్షణ లేకుండా నాసిరకంగా రోడ్డు వేసి వెళ్లారు.దీనిపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్ వివరణ కోసం ప్రయత్నం చేయగా వారు ఫోన్ స్పందించలేదు.దీనిపై ఆర్ అండ్ బి డిఈ శ్యామ్ చరణ్ సింగ్ ను వివరణ కోసం ఫోన్లో ప్రయత్నించగా వారు స్పందించలేదు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**హిందూపురం ఫిబ్రవరి 28సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ




సందర్భంగా మున్సిపల్ చైర్మన్ , డీన్ ,పరిపాల అధికారి తదిత రులు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటామని తెలిపారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజన్నారు. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశ గడ్డపై చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి స్కెన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్ అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని గొప్పగొప్ప శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరి మనదేశ గౌరవాన్ని పెంచాలని ఆకాంక్షించారు ప్రతి విద్యార్థి ప్రజలకు అవసరమైన పరిశోధనలు చేయాలని సూచించారు. ఇదే సందర్భంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలపై చేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి .ఈ .రమేష్ కుమార్, బీజేపీ నాయకులు రమేష్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ సతీష్ కుమార్ ,రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ ,పాఠశాల పరిపాల అధికారి ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, ఉపాధ్యాయులు మాధవి, పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేమకల్ లో ఘనంగా...

# జాతీయ సైన్స్ దినోత్సవం

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి28 సూర్య న్యూస్** చిప్పగిరి మండల పరిధిలోని నెమకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని




ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సోమలింగప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోమలింగప్ప మాట్లాడుతూ సైన్స్.. నిజమని, నిరూపితమైనదని ఎటువంటి మాయలు, మర్మాలు లేని శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనం అని తెలిపారు. ప్రపంచం ఆధునిక యుగంలో అడుగిడుతున్న తరుణంలో సైన్స్ ఆవిష్కరణలు మనిషి మేధో సంపత్తి కి తార్కానాలన్నారు. సైన్స్ ను మనిషి మనుగడకు ఉపయోగించుకుంటే లాభమని..అదే సైన్సును ప్రకృతి, జీవ వినాశనానికి ఉపయోగించుకుంటే భూ మండలం మీద మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. కార్యక్రమంలో మరో సైన్సు ఉపాధ్యాయులు రంగస్వామి, తెలుగు ఉపాధ్యాయులు బసవరాజు, ఇంగ్లీషు ఉపాధ్యాయులు యాసిన్ భాషా, బాబాసాహెబ్,గణిత ఉపాధ్యాయులు ఏ సోమలింగప్ప, మల్లయ్య, సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు మహమ్మద్ భాష, హిందీ ఉపాధ్యాయిని సుభాషిని పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల చే ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది.

# మిర్చికు కనీసం క్వింటాకు 20 వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి

**వేరు తెగుళ్లు, పంట నల్లి వచ్చి మిర్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50,000-/- నష్టపరిహారం (క్రాఫ్ ఇన్సూరెన్స్) అందజేయాలి**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో మిర్చి రైతులతో కలిసి మిర్చికి వేరు తెగులు కుళ్ళు సోకిన పంట పొలాలను మరియు మిర్చి కల్లాలను పర్యటించిన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మిర్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వ రైతులను మోసం చేసింది.మిర్చి క్వింటాకు రూ.20000 అందితేనే రైతుకి గిట్టుబాటు ధర అవుతుంది.మిర్చి ప్రస్తుతం మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర సాధించినట్టు గొప్పగా చెప్పుతున్నా కూటమి ప్రభుత్వం, ఎకరకు సగటు 20 క్వింటాలకు, క్వింటాకు రూ.20,000 చెల్లించాలి.మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకే ఉందన్నారు. అయితే రైతులకు గిట్టుబాటయ్యేలా రూ.11,781 ధర కల్పిస్తున్నామని ప్రభుత్వం పేర్కొనడం శోచనీయమన్నారు.మిర్చి రైతులను పూర్తిగా ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. అమరావతి, ఢిల్లీలో రెండు గోడల మధ్య కూర్చుని ధర నిర్ణయిచటం బాధాకరమన్నారు.ఈ–క్రాప్ ఆధారంగా పంట విస్తీర్ణాన్ని పరిశీలించి క్వింటాకు రూ.20 వేల చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మిర్చి రైతుల పక్షాన నిలిచి పోరాడుతున్నారని గుర్తు చేశారు. రైతులను ఆదుకోకుంటే





తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, మక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కనగాల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు పిడికిలి కోటేశ్వరరావు, ఉన్నం శ్రీనివాస్ రావు, రైతు నాయకులు లగడపాటి సురేష్, నీటి సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి జనార్ధన్ రావు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలూరి నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ తాలూరి నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ ధారావత్ వెంకటరమణ, లగడపాటి కృష్ణారావు, ఇంజమ్ రవి, ఏలూరు సత్యనారాయణ, కురివెళ్ల రాయప్ప, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లపాటి నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారావత్ మహేష్, దైయద కృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ లగడపాటి మోహన్ రావు, కొంకి వేణు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె పాషా సాహెబ్, దాములూరి శ్రీనివాసరావు, కన్నమాల శామ్యూల్, పట్టణ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, నల్లబోతుల వెంకటేష్, మల్లెబోయిన సైదులు, గజం నాగేంద్ర, బొజ్జా సాయి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని సవాల్ చేసే విధంగా...

# సైన్స్ డే సెలబ్రేషన్స్

**దేవరపల్లి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** శ్రీ చైతన్య పాఠశాల నందు సైన్స్ డే సెలబ్రేషన్స్ ఆనాటి శాస్త్రవేత్తల యొక్క విజ్ఞానాన్ని సవాలు చేసే విధంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్,



క్విజ్, స్పీచ్, డాన్స్, సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు.ఈ కాంపీటీ షన్లల్లో గెలిపొందిన విద్యార్థులకు మెమెంటోస్, మెడల్స్ సర్టిఫికేట్స్ ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ సైన్సు అనగా పరిశోధిం చడమే కాకుండా కొత్త విషయాలను కనుగొనే విధానంలో విజ్ఞానం ద్వారా ప్రతీ ఒక్క విద్యార్థి ఒక శాస్త్రవేతలా సమజంలో నిలవాలి అని తెలిపారు,మరియు వైస్ పిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ సైన్సు అనగా ఎల్లప్పుడూ కొత్త విషయులను సమాజానికి అందజేయడం అని తెలిపారు, మరియు ఏ.జి. యం పార్థ సారథి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైన్సు డే శుభాకాంక్షలు మరియు గెలిపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమం

**హిందూపురం ఫిబ్రవరి 28సూర్య న్యూస్** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డు నందు ఉన్న భాష్యం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా భాష్యం స్కూల్ చైర్మన్ రామకృష్ణ, వైస్



చైర్మన్ హనుమంత రావు, సి ఈ ఓ అనిల్ కుమార్, జెడ్.ఈ.ఓ. రవి వర్మ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్ ప్రత్యేక అతిథి గా పాల్గొన్నారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో విద్యార్థినీ విద్యార్థులు కనబరచిన ప్రతిభను చూసి అభినందించారు. భాష్యం పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్ లో అగ్రస్థానంలో నిలబడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, నాగేంద్రమ్మ, ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, హెడ్ మాస్టర్ సల్మా, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.22 లక్షల కోట్లతో బడ్జెట్

**ఈ బడ్జెట్ అన్ని వర్గాలకు వెన్నుదన్ను:మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 28సూర్య న్యూస్:** 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3.22 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు వెన్నుదన్నుగా ఉందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని పేర్కొన్నారు. తల్లికివందనం, అన్నదాత సుఖీభవన పథకాలకు నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. బీసీలకు బడ్జెట్‌లో



అధిక ప్రాధాన్యత ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతున్నాయని కొనియాడారు. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. గత ఐదేళ్లు వైకాపా బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారన్నారు. నేడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునఃప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. బీసీల అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని బీసీలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయమని ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు.

## మెటీరియల్స్ అందజేస్తున్న

# శ్రీకాంత్ రవల్కర్

**రాయదుర్గం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండల పరిధిలోని నేత్రపల్లి గ్రామంలో ఇన్ఫినిటీ ఫిన్ క్రాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మిషన్ ప్రమోటింగ్ ఎడ్యుకేషన్ లో భాగంగా సంస్థ సీఈవో, ఎండి ఫౌండర్ శ్రీకాంత్ రవల్కర్ ఆధ్వర్యంలో . శుక్రవారం రూరల్ మండలం నెత్రపల్లి గ్రామంలోని. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యారులకు ఇన్ఫినిటీ ఫిన్ క్రాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రాయదుర్గం బ్రాంచ్ వారు పెన్నులు, నోట్ బుక్స్ స్టడీ ప్యాడులు, స్పెషల్ కిట్ 1,50,000 రూపాయల విలువ గల వస్తువులను అందజేశారు. అదేవిధంగా పాఠశాల సిబ్బంది కొరకు కుర్చీలు, బీరువాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. రీజనల్ సేల్స్ మేనేజర్ చాంద్ బాషా, ఏరియా మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ బోయ అనిల్ కుమార్, బోయ శ్రీనివాసులు, మరియు స్టాప్, స్కూల్ ఇన్చార్జి హెడ్ మాస్టర్ ఈశ్వరప్ప, టీచర్స్ రవి కుమార్, ఉపాద్యాయుల సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసారు.






## స్మార్ట్ మీటర్లపై ఏపీఈఆర్సి నిర్ణయాన్ని

# ఉపసంహరించుకోవాలి

**: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్**


**రాయదుర్గం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రజలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నప్పటికీ, పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తపరుస్తున్నప్పటికీ వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని డిస్కాంలు ప్రతిపాదించిన విధంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తప్పనిసరి చేస్తూ ఏపిఈఆర్సి ఇచ్చిన తీర్పును సిపిఐ(యం) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ తీర్పును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. క్వాజీ జ్యుడీషియల్ అథారిటీగా ఉంటూ వినియోగదారుల హక్కులను పరిరక్షించాల్సిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాంగంగా మారిపోయిందని సిపిఎం భావిస్తుందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలని, బిగింపులను ఎక్కడకక్కడ తిరస్కరించాలని ప్రజలకు సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తోందని అన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నూటికి నూరు పాళ్ళు కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉద్దేశించిందని దీనివల్ల వినియోగదారులపై అదనపు భారం పడుతుందని. ప్రజల అనుమతి లేకుండా ఈ విధంగా బలవంతంగా స్మార్ట్ మీటర్లును బిగించే హక్కు రాష్ట్రానికి గాని, ఏపిఈఆర్సికి గాని లేదని. ఒక వైపు ఛార్జీలు పెంచడం లేదంటూనే మరొకవైపు చార్జీల పెంపుదలకు మూలంగా ఉండే స్మార్ట్ మీటర్లు బిగించడం దొడ్డి దారిన చార్జీల భారాన్ని పెంచడం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ముందు సెకీ ద్వారా అదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాలను ఏపిఈఆర్సి ఖరారు చేసిందని,ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా అదానీ అవినీతి బట్టబయలై, ఆ ఒప్పందాలను పలు రాష్ట్రాలు, దేశాలు తిరస్కరించి వెనక్కు పంపిస్తున్న నేపథ్యంలో మన రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి దానికి ఆమోదముద్ర వేయడం అవినీతికి ఆమోదం తెలపటమేనని. లక్ష ఇరవై వేల కోట్ల అదనపు భారాన్ని వినియోగదారులపై హక్కు ఏపిఈఆర్సికి లేదు. సెకీతో జరిగిన ఒప్పందాల వల్ల వినియోగదారులపై అదన భారం పడుతుందని విద్యుత్ శ్వేతపత్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో పేర్కొన్నదని. అయినా ఏపిఈఆర్సి దీనికి ఆమోదం తెలపడం గర్హనీయం అని. వెంటనే సెకీ ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల తీర్పును, బిగింపులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని తెలిపారు.



# ఆపదలో ఆదుకున్న ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్

**ఉపేందర్ కుటుంబానికి 10 లక్షల చెక్కు అందచేత...ఎస్ బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ బండి నరేష్**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** మండలంలోని గంధంపల్లి గ్రామంలో 2024 డిఎస్సి లో టీచర్ ఉద్యోగం సాధించి ఇటీవల మృతి చెందిన సంద్ర ఉపేందర్ కి ప్రభుత్వ టీచర్ ఉద్యోగం వచ్చి నెల రోజులు కాకా ముందే విధుల్లో బాగంగా స్కూలుకు వెళ్తుండగా ప్రమాదవాశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి మరణించారు,ఉపేందర్ ఎస్ బీఐ లైఫ్ లో 25,000 తో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకోవటం జరిగింది, తన డెత్ క్లెయిమ్ కింద 10 లక్షల బీమా ఎస్ బీఐలైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ బండి నరేష్ మృతుడి ఉపేందర్ కుటుంబ సభ్యులకు నామినీ సంద్ర స్వప్న కు శుక్రవారం అందచేశారు,ఈ సందర్భంగా సీనియర్ అడ్వైజర్ భూక్యా




కుమార్ మాట్లాడుతూ ఎస్ బీ ఐ లైఫ్ స్మార్ట్ స్కాలర్ పాలసీ కేవలం 25,000 వేలు హాఫ్ ఇయర్ మోడ్ ఎంచుకుని పాలసీ తీసుకున్న ఉపేందర్ యాక్సిడెంట్ లో మరణించగా 10 లక్షలు యాక్సిడెంట్ భీమా అందించటంతో పాటు మిగిలిన 5 సం,, పూర్తి ప్రీమియం లు ఎస్ బీఐ లైఫ్ చెలించి చివరికి చైల్డ్ కి 18 సం పూర్తి అయ్యాక పూర్తి అయి మెచూరిటీ ప్రీమియం డబ్బులు చైల్డ్ కి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైఫ్ మిత్ర భూక్యా కుమార్,జె ఓటిసి లైఫ్ మిత్రలు జెట్టి యాకయ్య, మంద కార్తీక్, నరాల ఆంజనేయులు ఎస్బిఐ పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన...

## అద్భుతమైన బడ్జెట్ ఇది

**బీసీ ఎస్సీ ఎస్టీ లకు వ్యవసాయం , విద్య మరియు వైద్యంకు పెద్ద పీట**

**శ్రీ సత్యసాయి బీజేపీ జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్**

**శ్రీ సత్యసాయి బ్యూరో ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ చాలా బాగుంది. పేద మధ్య తరగతి వారికి అలాగే విద్యార్థులకు రైతులకు



ఈ బడ్జెట్ లో పెద్ద పీట వేశారు.రాష్ట్ర బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,రూ.3,22,359 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,51,162 కోట్లు మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు మహిళా శిశు సంక్షేమం,దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1,228 కోట్లు పాఠశాల విద్యాశాఖకు రూ.31,805కోట్లు ఉన్నత విద్యాశాఖకు రూ.2,506 కోట్లు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లుపంచాయతీరాజ్ శాఖకు రూ.18,847 కోట్లుపురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు గృహనిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లుజలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు ఆర్అండ్‌బీకి రూ.8,785 కోట్లు యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు గృహ మంత్రిత్వశాఖకు రూ.8,570 కోట్లుతెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు మద్యం, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు పోలవరం కోసం రూ.6,705 కోట్లు జల్ జీవన్ మిషన్ కోసం రూ.2800 కోట్లు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లుపౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లుఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.27,518 కోట్లు ఆర్టీజీఎస్‌కు రూ.101 కోట్లు దీపం 2.%వా% పథకానికి రూ.2,601 కోట్లు మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు స్వచ్ఛ ఆంధ్రకు రూ.820 కోట్లు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి రూ.3,486 కోట్లు ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు.ఈ రోజు రాష్ట్ర%శీ% నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్ర బాబు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మరియు బీజేపీ నేతృత్వంలో ఒక నవ శకానికి నాంది పాలక బోతోంది.అభివృద్ధి ధ్యేయంగా ఈ డబల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది.గడచిన 5 ఏళ్ల పాలనలో రాష్ట్ర%శీ% అభివృద్ధి లో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది.ఈ రోజు ఆ లోటును భర్తీ చేసి రాబోయే 4 ఏళ్లలో ఆర్థికంగా కూడా రాష్ట్ర%శీ% దేశం లోని మిగతా అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా ఉంటుంది అని అభిప్రాయ పడుతున్నాము.రాష్ట్ర ముఖ్య మంత్రి,ఉపముఖ్య మంత్రి మరియు విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ కు ,ఆర్థిక శాఖ మంత్రి కి ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా బీజేపీ తరఫున ,ప్రజల తరఫున మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

### కరాటే పేరుతో స్కూల్ పిల్లల దగ్గర....

## డబ్బులు వసూలు చేస్తున్న కరాటే మాస్టర్లు

**చర్ల ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్యంలో నడుస్తున్న కో ఎడ్యుకేషన్ పాఠశాలలు గాని ఆశ్రమం పాఠశాలలు గాని గురుకులం కేజీబీవీ పాఠశాలలు గాని మొదలైన అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ మూమెంట్ నేర్పమని ప్రభుత్వం చెప్తుందని సెల్ఫ్ డిఫెన్స్ అంటే అటాక్ చేస్తే డిపెండ్ చేయడం డిఫెన్స్ మీద అటాక్ చేయడం కరాటే మాస్టారులు నేర్పించాలి కానీ ఒక మూడు కటాలు నేర్పించేసి ప్రైవేట్ టోర్నమెంట్ లకు తీసుకెళ్లడం జరుగుతుందని ఈనెల 23న కొత్తగూడెంలో జరిగిన కరాటే పోటీలో ఆశ్రమ పాఠశాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల కొంతమంది పిల్లలు పాల్గొన్నారు. అందులో పాల్గొన్న కరాటే మాస్టర్లు ఒక విద్యార్థినుండి 1000 రూపాయల నుండి 800 రూపాయల వరకు వసూలు చేశారని ఆరోపించారు. అసలు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కరాటే మాస్టర్లు జీతం తీసుకొని వెళ్ళాలి కానీ ప్రత్యేకంగా హాస్టల్ విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసి టోర్నమెంట్ పోటీకి తీసుకెళ్లడం ఆ యొక్క టోర్నమెంట్ హోస్టుతో అందరికీ మెడల్స్ వచ్చేటట్లు మాట్లాడడం జరుగుతుందని అన్నారు.అసలు మెడల్స్ అందరికీ ఎలా ఇస్తున్నారు అంటే ఫస్ట్ మరియు సెకండ్ స్థానంలో ఉన్నవారికి మెడల్స్ సర్టిఫికెట్లు ఇస్తారు కానీ మాస్టారు డబ్బులు ఇచ్చి కొనడం జరుగుతుందని ఆరోపించారు.ప్రభుత్వ పథకం ప్రకారంగా పిల్లలకు మార్ష లార్ట్ స్ మరియు క్రమశిక్షణ నేర్పించాలి క్రమశిక్షణ అనేది మాస్టర్ లోనే లేదని ప్రభుత్వ పాఠశాల నుండి ఆశ్రమ పాఠశాల నుండి పిల్లలను తీసుకెళ్లాలని ఎలాంటి పరిమిషన్ లేకుండానే తీసుకెళ్తున్నారని ప్రభుత్వ పథకం ప్రకారంగా పాఠశాలలో కరాటే క్లాసులు చెప్పడానికి పర్మిషన్ ఇవ్వకుండా వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని పిల్లల దగ్గర తీసుకున్న డబ్బులను తి రిగి ఇవ్వాలని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ శరం రవీంద్ర. కోరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి పంపిణీ

**బిక్కవోలు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం క్షత్రియ




యూత్ ఫెడరేషన్ వారి ద్వారా సమకూర్చబడిన పరీక్షా సామగ్రి ను అనపర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణం రాజు విధ్యార్థినీ విద్యార్థులకు అందజేశారు అంతేకాకుండా ఈ రోజు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ స్ఫేర్ ను సందర్శించి బాల బాలికను అభినందించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి పరీక్షలు రానున్నాయని ప్రతి విద్యార్థి ఒత్తిళ్లకు లోను కాకుండా జాగ్రత్తగా పరీక్షలు వ్రాయాలని ముందుగా బాగా వచ్చిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాసి తరువాత మిగిలిన ప్రశ్నలకు జవాబులు రాయాలని అంతేకాకుండా చేతి వ్రాత అందంగా ఉండేలా చూసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు వాసు, హరి, సాయి, విశ్వేష్, సందీప్, పాల్గొనడం జరిగింది.

# పశు వైద్య విద్యార్థుల స్టైఫండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచాలి

**ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్...ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు**

**రాయదుర్గం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 3వ తేదీ నుండి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తరగతులు బహిష్కరించి చేస్తున్న సమ్మెను విరమింప చేసేందుకు మరియు వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలైన తిరుపతి, పొద్దుటూరు, గన్నవరం, గరివిడి విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీనుండి క్లాసులను బహిష్కరించి సమ్మెను నిర్వహిస్తూ రిలే దీక్షలు చేస్తున్నారు. వారి సమస్యలను తిరుపతిలోని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి వర్యులు శ్రీ అచ్చెన్నాయుడు, శ్రీ నారా లోకేష్, గారికీ తిరుపతిలోని యూనివర్సిటీ వైఛాఛాన్సలర్ గార్ల దృష్టికి స్వయంగా కలిసి విన్నవించారు. ప్రభుత్వం సమ్మె చేస్తున్న విద్యార్థుల ప్రతినిధులను చర్చలకు ఇంతవరకు ఆహ్వానించలేదు.విద్యార్థులు ఇంటర్న్ షిప్ చేసే సమయంలో వారికి ఇచ్చే స్టై ఫండ్ 2013 నుండి రూ? 7,000 నుండి రూ. 12,000 మాత్రమే ఉంది. జనరల్ వైద్యవిద్యను చదివే



విద్యార్థులకు స్టైఫండ్ రూ?25 వేల నుండి రూ? 65,000 వరకు ఉంది. దేశానికి వెన్నుముకలాంటి రైతులు పెంచే పశు వులకు వచ్చే వ్యాధుల బారి నుండి కాపాడుతూ పశుసంపద అభివృద్ధికి తోడ్పడుతున్న భవిష్యత్తు పశు వైద్యుల పట్ల ప్రభుత్వము నిర్లక్ష్యం వీడనాడాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలి పశువైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి డిమాండ్లు 2013 నుండి ఎదుగుబొదుగు లేకుండా పశు వైద్య విధ్యార్థులకు చెల్లిస్తున్న స్టైఫండ్ను జనరల్ మెడిసిన్ చదివే వైద్య విద్యార్థులతో సమానంగా పెంచాలి.2024 నవంబర్, డిసెంబర్ మాసాల నుండి బకాయిలు పడిన స్టైఫండ్ను వెంటనే చెల్లించాలి.రాష్ట్ర వ్యాప్తంగా వెటర్నరీ కాలేజీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను, పశువైద్యశాలల్లో ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులను భర్తీ చేయాలి. రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లను అప్ గ్రేడ్ చేసి పశువైద్యులను నియమించలని కోరుచు సత్వరమే పశువైద్య విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించాలి లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వానికి హెచ్చరిక చేస్తున్నాము ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కోశాధికారి దినకర్ ఉపా అధ్యక్షులు రాజు మున్నా తరుణ్ మాధవ్ పుష్ప ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కుమార్ %నాకొఖీ% నాయకులు గంగాధర్ వెంకీ రామ్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### సిమెంట్ మైనింగ్ విస్తరణకు ప్రజాభిప్రాయ సేకరణలో

## సానుకూల స్పందన

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ వారిచే జయంతిపురం ఈస్ట్ బండ్ లైమ్ స్టోన్ మైన్ నుండీ సాలీనా 1.20 మిలియన్ టన్నుల




సున్నపురాయి ఉత్పత్తి సంభందించిన శుక్రవారం కాలుష్య నియంత్రణ మండలి అధికారి పి.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జి లక్ష్మిష అధ్యక్షతన శుక్రవారం ప్రజా అభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేశారు ముఖ్యంగా సమీప గ్రామ యువతకు ఉపాధి కల్పించాలని, కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని, మరియు తమ గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషికి అభినందనలు తెలియచేస్తూ భవిష్యత్ లో కూడా ఫ్యాక్టరీ సహాయ సహకారం అందించాలని కోరారు.

గ్రామ ప్రజలు, రైతులు, నాయకులు తెలియచేసిన సమస్యలు, అభ్యర్థనలను దశలు వారీగా పరిష్కరిచుకుంటూ వెళ్తామని రామ్ కో సిమెంట్స్ యూనిట్ అడ్మిన్ మరియు అకౌంట్స్ ఫరూక్ మహమ్మద్ తెలియచేశారు. రైతులకు, సమీప గ్రామ ప్రజలకు ఏటువంటి ఇబ్బంది లేకుండా కాలుష్య నియంత్రణ చర్యలు చేపడుతున్నాం మరియు భవిష్యత్తులో కూడా మరింత నూతన సాంకేతికతను ఉపయోగిస్తామని తెలియచేశారు. సభలో తెలియచేసిన సూచనలు యూనిట్ యాజమాన్యానికి తెలియచేస్తం అనీ తెలిపారు. ప్రతి అంశాన్ని మినిట్స్ రూపం పొందుపరిచి ప్రభుత్వానికి తెలియజేస్తామని కాలుష్య నియంత్రణ మండలి అధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు జి లక్ష్మిష, నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె బాలా కృష్ణ, పి శ్రీనివాస పర్యావరణ ఇంజనీర్ రావు కాలుష్య నియంత్రణ మండలి, రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ ప్రతినిధులు, సమీప గ్రామ ప్రజలు, నాయకులు, ఎన్ జీ ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాహుల్‌లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**చర్ల పిబ్రవరి 28 సూర్య న్యూస్ :** మండల కేంద్రం లోని రాహుల్ విద్యాలయంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రధానా చార్యులు వర్మ రాజు అధ్యక్షతన విజ్ఞాన



శాస్త్ర విభాగం ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించారు..ఈ సం దర్భంగా సైన్స్ ఉపా ధ్యాయులు సైన్స్ విశిష్టతను,జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. అలాగే విజ్ఞాన శాస్త్రవేత్తలు అయిన న్యూటన్, సివి.రామన్, లూయి పాశ్చర్, ఐన్ స్టీన్, జగదీశ్ చంద్రబోస్ తదితర వేషాధారణ లో ఉన్న శాస్త్రవేత్తల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు.అనంతరం విద్యార్థులు వారు చేసిన ప్రాజెక్ట్ ఒక్కొక్కటి గా వివరించారు..చివరిగా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.విద్యార్థులు వారిలో ప్రతిభ ను కనబరిచి ప్రాజెక్టులు చేయడంతో విద్యార్థులను, వారికి సహకరిస్తు, ప్రోత్సహం అందిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాక్టర్ డి.ఎన్ కుమార్,డాక్టర్ ప్రతిభ, ఈడి టీవీపీసీ శాస్త్రీ, ప్రిన్సిపాల్ వర్మ రాజు, తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎంవీల్ నరసింహ రావు,సైన్స్ ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్, అద్దంకి బోస్ బాబు,బిట్రగుంట క్రాంతి కుమార్,ఎమ్ సునీత,ఆవుల జ్యోతి,గడ్డం శ్రీకాంత్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులను సత్కరించి వారి

## సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 28సూర్య న్యూస్** కాకినాడ జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం ఉద్యోగ విధులు నిర్వహించి ది.28.02.2025 వ తేదీకి రిటైర్ అయిన 1984 సం,కి చెందిన ఎస్.ఐ మరియు 1983, 1987 సం.కు చెందిన ఇద్దరు ఎ.ఎస్.ఐ లు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు.ఎస్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా



ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారిని ఆదేశించడం జరిగింది. పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పి ఎ ఆర్ శ్రీనివాసరావు ఇతర అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఉద్యోగ విరమణ చేసిన వారుఎం.రామక్రిష్ణ రాజు ఎస్.ఐ, డి సి ఆర్ బి , కాకినాడ డి.వి రమణ మూర్తి ఎ.ఎస్.ఐ, ట్రాఫిక్ 2 పి ఎస్. కాకినాడ ఎస్. ప్రసాద్ రావు,ఎ.ఎస్.ఐ, తొండగి పి ఎస్ లోపనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయడం జరిగింది.

### మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా పల్లకి భజన కార్యక్రమాలు

## శివ నామస్వర్ణ మొదలగు కార్యక్రమాలు

**దేవరపల్లి ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** మండలం లోని పల్లంట్ల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు భా గం గా ఆలయం వద్ద శ్రీ శ్రీనివాస కోలాట భజన మండలి సంగా యిగూడెం కోలాట కార్యక్రమం నిర్వహిం చారు అనంతరం స్వామి పల్లకి సేవ



కార్యక్రమం అంగరంగ వైభవంగా శివ నామ స్వరంతో బాణ సంచారంతో ఘనంగా నిర్వహించినారు అనంతరం స్వామివారి అమ్మవారి శ్రీ పుష్పయోగం కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు పీఠల మీద కూర్చుని ఆలయ అర్చకులు వై. సుజన శర్మ, రామకృష్ణ శర్మ, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం దంపతుల కు తాంబూలాల కార్యక్రమం నిర్వహించినారు అనంతరం స్వామివారి కి పవళింపు సేవ కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్ర నాథ్ చటర్జీ దంపతులు, మొక్కపాటి శ్రీనివాసరావు, గంధం సూర్యచంద్ర దంపతులు, తాళ్లూరి శ్రీనివాసరావు దంపతులు, ఎలమాటి రామారావు దంపతులు, నల్లమాటి జానకిరామయ్య దంపతులు, నల్లమాటి నాగేశ్వరరావు లలిత దంపతులు, కొయ్యలమూడి కాశి విశ్వనాథం, గీత దంపతులు , కొయ్యలమూడి వీరభద్ర తేజ పల్లవి దంపతులు కరుటూరి పానయ్య లక్ష్మి దంపతులు మరియు దేవరపల్లి మండల వివిధ ఆలయాల కమిటీల సభ్యులు తోట సత్యనారాయణ దంపతులు, గేలం వెంకటేశ్వరరావు దంపతులు, కరటూరి నరేంద్ర, వల్లభనేని దుర్గాప్రసాద్ దంపతులు, మునిపర్తి సత్తి బాబు మరియు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు మరియు ఆలయం వద్దకు స్వామి తీర్థప్రసాదాలు, స్వీట్లు, పళ్ళు, అల్పాహారం, కమిటీ సభ్యులు అందించినారు.

### విద్యాబుద్ధులు నేర్పించడంలో....

# నంబర్ వన్‌గా నిలుస్తున్న రిషి ఈ ఎం యూపీ స్కూల్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** శ్రీ రిషి ఈఎం యు పి స్కూల్ ఓబులవారిపల్లె నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది ప్రతి సందర్భంలోనూ పాఠశాలలో కుల మతాలకతీతంగా సాంస్కృతిక దేశభక్తి కార్యక్రమాలు నేర్పించడంలో ఓబులవారిపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి రిషి స్కూల్ నంబర్ వన్ గా పేరుగాంచింది సైన్స్ దినోత్సవాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది భారతీయ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ సివి రామన్ స్పెక్ట్రోస్కోపి రంగంలో ఒక ప్రధాన ఆవిష్కరణ చేశాడు దీనికి రామన్ ఎఫెక్ట్ అని పేరు కూడా పెట్టారు అని ఆయన తెలియజేయడం జరిగినది దీని జ్ఞాపకార్థం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది విద్యార్థులు ఎంఐఎం శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగినది ఆయన మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవాలని




తెలియజేయడం జరిగినది ఎంఐఎం శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో చక్కగా సైన్స్ ప్రాజెక్టులు తయారుచేసి వివరించడం జరిగినదని శ్రీ రిషి స్కూల్ విద్యార్థులు ఎంతో గొప్పగా ప్రాజెక్టులు గురించి వివరించడం జరిగినదని ఆయన తెలియజేయడం జరిగినది గెలుపొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ యువరాజ మరియు ఎం ఐ ఎస్ శంకర్ హెచ్ఎం దామోదరవల్లి మీదుగాచేతుల మీదుగా సర్టిఫికెట్స్ మరియు బహుమ తులను అందజేయడం జరిగినది సాయి వర్షక్ ఎయిర్ కూలర్ గీతాన్విత ఫో మింగ్ దిలీప్ సింహ జ్యూస్ టిన్ లైట్ తయారు చేయడం జరిగినది హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మా పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలియజేయడం జరిగినది ప్రాజెక్టులు చేసినటువంటి ప్రతి విద్యార్థికి బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు శివ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది కార్యక్రమాన్ని ఎంతో ఘనముగా నిర్వహించుకోవడం జరిగినది.

సూర్య



### యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ లు ఇంటి దగ్గర

# ఉదయం 7గంటల నుండి పంపిణి చేయాలి

**వేసవిలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ,పరిశుభ్రమైన త్రాగు నీరు అందించాలి**

**వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**కర్నూలు ఫిబ్రవరి 28 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ






ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. శుక్రవారం సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పెన్షన్లు, వేసవి కాలంలో త్రాగునీరు ఏర్పాట్లు,ఎం ఎస్ ఎం ఈ సర్వే , ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు, సోలార్ విద్యుత్ సంస్థల కొరకు భూమి కేటాయింపు మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...మంచి ప్రవర్తనతో పెన్షన్ దారులను గౌరవిస్తూ చెడ్డ పేరు రాకుండా పెన్షన్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5-30 వరకూ చెయ్యాలని, మిగిలినవి మరుసటి రోజు చేయాలని,పెన్షన్ దారుల కు ఐ వి ఆర్ ఎస్ సందేశం వినిపించాలని ఆదేశించారు.వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని, పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలి అని ఆదేశించారు.కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వము అందచేస్తున్న పథకాల పై సర్వే లో వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అనుసరించి సంబంధించిన అధికారులకు సర్వేలో వస్తున్న విషయాలు తెలిపి సరిచేసుకోవాలని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మార్చి 15 కు పూర్తి చేయాలని ,సోలార్ విద్యుత్ సంస్థలకు అవసరమైన భూమి కేటాయింపు చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య , డిఆర్ఓ వెంకట నారాయణమ్మ , జడ్పి సిఇఓ నాసర రెడ్డి, ఎస్సీ ఆర్ డబ్లు ఎస్ నాగేశ్వర రావు , ఎస్ఈ ట్రాన్స్కో ఉమాపతి,సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, మున్సిపల్ కమిషనర్ లు, డి పి ఓ, డి ఎస్ ఓ, డిఎం హెచ్ ఓ, పిడి డిఆర్డిఏ, డిసిహెచ్ఎస్,ఈ ఈ ఇరిగేషన్, జిల్లా పరిశ్రమల అధికారి,జిల్లా సర్వే అధికారి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన

# ఈ బడ్జెట్ పూర్తి గ్రాఫిక్స్

**ఇచ్చిన హామీలు కొండంత కేటాయించిన బడ్జెట్ రవ్వంత**

**బడ్జెట్ ఒక సంవత్సర కాలపు వివిధ రకాల కార్యాచరణల తో కూడిన పట్టిక**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**దేవనకొండ ఫిబ్రవరి 28సూర్య న్యూస్** బడ్జెట్ అన్నది సామాన్యునికి సైతం అర్థమయ్యే విధంగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముందస్తు ప్రణాళిక ఉంది



అని చెప్పడానికి,ప్రజలు నమ్మాలి, ఏమాత్రం సంకోచం ఉండకూడదు, కూటమి ప్రభుత్వం ఏ ఒక్క రంగానికి పూర్తిస్థాయిలో కేటాయింపులు లేకుండా అరకొరగా మ మ అనిపించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నకల్ సురేందర్ రెడ్డి అన్నారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలు 143 అందులో ప్రధానంగా ప్రచారం ఆర్భాటంగా సూపర్ 6 హామీలు గెలిపించాయి, ఏదైతే ప్రజలు ఆశాజీవులుగా కూటమికి ముద్దుగా 143 ని నమ్మి ఐ లవ్ యు చెప్పారు, అయితే 9 నెలలు గడిచిన పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన, పేదలు, అట్టడుగు వర్గాలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ప్రభుత్వ సహాయం ఎండమావిలా ఎదురుచూసే పరిస్థితి దాపురించడంతో సింపుల్గా ఐ హేట్ యు అని కూటమికి ప్రజలు బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుందని తెలియజేశారు.

### మాతృ మరియు శిశు మరణాలు

# నివారించాలి

**డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి**

**అనంతపురం :** మాతృ మరియు శిశు మరణాలు నివారించాలని డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి ఆదేశించారు. శుక్రవారం నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ అధ్యక్షతన జనవరి మాసంలో జిల్లాలో మాతృమరణాలు మరియు శిశు మరణాలు జరగడానికి గల కారణాలపై ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాతృమరణాలు, శిశుమరణాలు నివారించాలని, శిశు మరణం కానీ, మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్తహీనతతో బాధపడకుండా చూడాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని సూచించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని, ఏ శిశు అయినా నెలలు నిండక పుట్టినా, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నా, యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏశిశువుమరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డా.ఇందిరా ప్రియదర్శిని, చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డా. ప్రత్యూష, మత్తు మందు నిపుణులు డా.జగదీష్, వాక్సిన్ స్టోర్ మేనేజర్ బివి.రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లకుంట అంజనప్పకు ఎమ్మెల్సీగా అవకాశం..!

**హిందూపురం ఫిబ్రవరి 28 సూర్య న్యూస్ :** సత్య సాయి జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప కు ఎం ల్ సి గా ఆవకాశాలు మెండుగా ఉన్నాయి. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సంకల్పంతో అన్న నందమూరి తారక రామారావు 1983 లో తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా భావించి హిందూపురం లో పోటీ చేసి గెలుపొంది రాష్ట్రాన్ని పాలించారు. అప్పటి నుంచి నేటి వరకు హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ముందుకు వెళుతోంది.తదనంతరం ముచ్చటగా మూడోసారి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలవాలని సంకల్పంతో పార్టీ కోసం శ్రమించిన వారికి భరోసాగా నిలుస్తున్నారు. అందుకు తగ్గట్టుగా పార్టీ కోసం కరడగట్టిన కార్యకర్తల పనిచేసిన వారికి న్యాయం చేసే విధంగా ముందుకు దూసుకు వెళ్తున్నారు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా కింద 5 ఎమ్మెల్సీ పదవులు కాల పరిమితి ముగియనున్నాయి. ఇందుకు సంబంధించి మరో రెండు రోజుల్లో అధికారికంగా షెడ్యూల్ విడుదల కానుంది. హిందూపురం పట్టణం కొల్లుకుంటా గ్రామానికి చెందిన వడ్డే అంజనప్ప ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2014 శాసనసభ ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బరిలోకి దిగి గెలుపొందారు. ఎమ్మెల్యే బాలయ్యకు అండదండగా కొల్లుకుంట అంజన్నప్ప ఎన్నికల్లో పనిచేశారు. హిందూపురం నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అత్యధిక



మెజార్టీతో గెలుపొందడానికి కొల్లకుంట అంజనప్ప కృషి చాలా ఉందనే నియోజకవర్గ ప్రజల సైతం చర్చించుకుం టుంటారు. ఎలాంటి పదవులు ఆశించకుండా దాదాపు 30 ఏళ్లకు పైగా పార్టీ గెలుపే ధ్యేయంగా భావించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశాడని చెప్పవచ్చు. అంజనప్ప కృషిని గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం 2014 రూలింగ్ లో సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీగా అంజనప్పకు అవకాశం కల్పించాలని భావించినప్పటికీ అప్పట్లో కుదరలేదు. ఈసారి ఎలాగైనా వడ్డెర కులానికి చెందిన కొల్లకుంట అంజన్నప్పకి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించేందుకు అధిష్టానం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. వస్తున్న మీకోసం పాదయాత్రలో తన వంతు ఆర్థికంగా పార్టీ కార్యక్రమాల కోసం ఖర్చు చేశారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ తోడుగా ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాడు. నారా లోకేష్ తో కొల్లుకుంటా అంజినప్ప కు మంచి అనుబంధం ఉంది. తప్పకుండా నీకు న్యాయం చేస్తానని గతంలోనే అంజనప్పకు నారా లోకేష్ హామీ ఇచ్చాడు. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తెలుగుదేశం పార్టీ సభ్యత్వంలో హిందూపురం పార్లమెంటు మూడో స్థానంలో నిలిచింది. ఈ సభ్యత్వం కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గంలోకి వెళ్లి జిల్లా అధ్యక్షులు హోదాలో పార్టీకి చాలా శ్రమించాడని పార్టీ శ్రేణుల సైతం ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు అంజనప్ప పైన. రెండురోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ కానున్న నేపథ్యంలో పార్టీ పెద్దలను కలవడానికి విజయవాడకు వెళ్లాడు. ఇక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీర్వాదం సైతం అంజనప్ప ఉండడంతో హిందూపురానికి మరో పదవి వరించనుందని తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న కొల్లకుంట అంజన్నప్ప ఉమ్మడి జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలతో మంచి అనుబంధం ఉంది. వారందరూ కొల్లకుంట అంజన్నప్పకు మద్దతు తెలుపుతున్నట్లు కూడా విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం..


### నాయిా బ్రహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు

# ఉచితం విద్యుత్

**అందించేలా రాష్ట్ర వార్షిక బడ్జెట్ ఎన్నికల హామీ నిలబెట్టుకోవడం అభినందనీయం**

**బడ్జెట్ లో కేటాయింపులపై నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు హర్షం**

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 28సూర్య న్యూస్:** నాయీ బ్రహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అందించేలా రాష్ట్ర వార్షిక బడ్జెట్లో ప్రస్తావించడం పట్ల





నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, రూరల్ బిజెపి కో కన్వీనర్ యానాపు ఏసు హర్షం వ్యక్తం చేసారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ గురించి బడ్జెట్ లో కేటాయింపులు చేసి, హామీ నిలబెట్టుకున్నందుకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత విద్యుత్తు అమలుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో షాపులు ఉన్న నాయీ బ్రాహ్మణులకు ఈ పథకం వర్తిస్తుందని, అందుచేత షాపులు ఉన్నవారు కరెంట్ ఆఫీసులో అప్లై చేసుకోవాలని ఏసు సూచించారు. విద్యుత్ కార్యాలయంలో జె ఈ ని కల్సి ఈ విషయం ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు. ఆధార్ కార్డు,.రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయపు ధ్రువపత్రం, లేబర్ సర్టిఫికెట్, ఫోన్ నం, కరెంట్ బిల్లు జిరాక్స్ తీసుకుని కరెంట్ ఆఫీస్ లో దరఖాస్తుతో పాటు అందజేయాలని అయన తెలిపారు.

## జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు.. సివిల్ రైట్స్ డే

**పౌర హక్కుల పై అవగాహన కల్పించిన పోలీసులు..**

**ఈరోజు జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఆదేశాల మేరకు..**



**పుట్టపర్తి :** సివిల్స్ రైట్స్ డే సందర్భంగా పోలీసులు రెవెన్యూ అధికారులు కలిసి పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు భారత రాజ్యాంగ స్ఫూర్తితో సమాజంలో అణగారిన వర్గాలైన దళిత, గిరిజనుల సివిల్స్ రైట్స్ డే పౌరహక్కులపై అవగాహన సదస్సు లు నిర్వహించి వారి యొక్క హక్కులపై అవగాహన కల్పించారు గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## అర్హులకు కార్పొరేషన్ రుణాలు అందేనా..?

**కార్పొరేషన్ రుణాలపై కూటమి నాయకుల ఒత్తిడితో అటు సంబంధిత అధికారులు,**

**ఇటు బ్యాంక్ అధికారులలో అంతర్మధనం...ఆందోళనలో అప్లై చేసిన అర్హులు...!**

**హొలగుంద ఫిబ్రవరి 28 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వంతంగా ఏదో ఒక వృత్తి పని చేస్తూ జీవనం గడుపుతున్న వారి కోసం బీసీ కార్పొరేషన్ ద్వారా



సబ్సిడీపై రుణాలు అందించి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సాహం ఇచ్చేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలను ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ రుణాల ద్వారా నిరుద్యోగులు స్వయం ఉపాధిని పొంది తమకు తోచిన వృత్తిలో నైపుణ్యాన్ని చూపటం కోసం ఈ బీసీ కార్పొరేషన్ రుణాలు ఎంతో ఉపయోగపడతాయి. అయితే బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరులో అర్హులకు ఈ రుణాలు అందుతాయా లేదా అన్న అనుమానాలు అభ్యర్థులలో నెలకొన్నాయి. అసలు ఈ అనుమానాలు ఎందుకంటే... బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న ఎంతోమంది నిరుద్యోగ స్వయం ఉపాధి పొందుతున్న యువత కు కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేసేందుకై సంబంధిత అధికారులు మరియు బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలను ఏర్పాటు చేయాలి. అయితే మండలంలో మాత్రం ఈ ఇంటర్వ్యూలు కేవలం నామమాత్రంగా చేపట్టారని పలువురు అభ్యర్థులు అంటున్నారు. అంతేకాకుండా ఈ బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూల కన్నా ముందే సెలెక్టెడ్ లిస్టు బ్యాంకులకు చేరాయని అయితే అధికారులు మాత్రం కేవలం నామమాత్రంగా ఇంటర్వ్యూలను నడిపి చేతులు దులుపుకున్నారని అభ్యర్థులతో పాటు ఎంతోమంది కూటమి నాయకులు సీనియర్ నాయకులలో సైతం ఈ విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు నిదర్శనంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ పంపావతి, ఎర్రి స్వామి, జేరు బండి అంజి, మంగలి వెంకటేష్ తదితరులు సైతం ఇంటర్వ్యూలు జరిగిన తీరుపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

**బీసీ కార్పొరేషన్ రుణాలపై జరిగిన ఇంటర్వ్యూలు నామ మాత్రమే - తెదేపా సీనియర్ నాయకులు ఎస్.పంపావతి, ఎర్రి స్వామి ,అంజి,దిడ్డి వెంకటేష్ ,ఎం. వెంకటేష్**


మండల కేంద్రంలో బీసీ సామాజిక వర్గంలో ఉన్న అభ్యర్థులకు కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేయుటకు చేసిన ఇంటర్వ్యూలు కేవలం నామమాత్రంగా అధికారులు చేపట్టారని, అయితే అధికారులు చేపట్టిన ఇంటర్వ్యూల్లో బ్యాంకు అధికారులు లేకుండా ఇంటర్వ్యూలో నిర్వహించటం చూస్తుంటే బీసీ కార్పొరేషన్ రుణాలను అర్హులకు అందించడంలో అధికారులకు ఎంత మాత్రం శ్రద్ధ ఉందో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించిన తీరు చూస్తేనే అర్థమవుతుంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరులో కూటమిలో ఉన్న నాయకుల ద్వారా కొన్ని సెలెక్షన్లు జరిగాయని వస్తున్న కథనాలు ఎంతవరకు సబబు. కావున ఇప్పటికైనా బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరులో అధికారులు అర్హులకు ఈ రుణాలు అందేలా చూడాలి.

### ప్రభుత్వానికి, సమాచార సాధనాలకు మధ్య వారధిగా నిలిచిన

# డిపిఆర్వో కాశయ్య పదవీ విరమణ

**కాశయ్య దంపతులకు కలెక్టర్ , జెసి , డి ఆర్వో , సిబ్బంది తదితరుల సత్కారం**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 28సూర్య న్యూస్:** ప్రభుత్వానికి, సమాచార సాధనాలకు మధ్య వారధిగా నిలిచి, ప్రజలకు సత్వర సమాచారం అందడంలో కీలక భూమిక పోషించి, అందరి మన్ననలూ అందుకున్న ఐకా కాశయ్య అభినందనీయులని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు, డిఆర్వో టి సీతారామ మూర్తి తదితరులు పేర్కొన్నారు. విశ్రాంత జీవనం నిండు నూరేళ్లు ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కాశయ్య పదవీ విరమణ సందర్భంగా స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలోని సర్వారాయ కళామందిరంలో సమాచార శాఖ సిబ్బంది శుక్రవారం అభినందన వీడ్కోలు సభ నిర్వహించారు. కలెక్టర్ పీ ప్రశాంతి కాసయ్య దంపతులను క్యాంపు కార్యాలయంలో అభినందన తెలియచేస్తూ సన్మానించారు.విధి నిర్వహణలో కాశయ్య చేసిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు.జిల్లా యంత్రాంగానికి పాత్రికేయ వర్గానికి వారధిగా విలువైన బాధ్యతలు నిర్వహించారని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి సీతారామ మూర్తి పేర్కొన్నారు .పాత్రికేయులు వి ఎస్ ఎస్ కృష్ణకుమార్, కెవి శైలేంద్ర, అప్పలనాయుడు, జిల్లా పౌర సమాచార అధికారి శిహెచ్ శ్రీనివాసు, డివిజనల్ పిఆర్వోలు లక్ష్మణా ఆచార్యులు,



కుటుంబ సభ్యులు తదితరులు మాట్లాడుతూ విధి నిర్వహ ణలో కాశయ్య తో గల అనుబంధాన్ని ప్రస్తావించారు.2022 జనవరిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొందారు. ఆతర్వాత జిల్లాల విభజనల ప్రక్రియలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటైన నూతన తూర్పుగోదావరి జిల్లా జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏప్రిల్ 2022లో బాధ్యతలు చేపట్టి ఇప్పటి వరకు దిగ్విజయంగా అంకితభావంతో విధులు నిర్వర్తించి, వివాద రహితునిగా నిలిచారని పలువురు పేర్కొన్నారు. విశ్రాంత జీవనంలో ప్రశాంతంగా గడుపుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కాశయ్య దంపతులను ఘ నంగా సన్మానించి, జ్ఞాపిక, సన్మాన పత్రం అందజేశారు. పలు వురు పాత్రికేయులు, సమాచార శాఖ ఉద్యోగులు, సిబ్బంది, బందు మిత్రులు పూలమాలలతో ముంచెత్తారు. విశ్రాంత డివిజనల్ పిఆర్వోలు అలీ, సాయిబాబా, అమలాపురం డివిజనల్ పీఆర్వో రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.